గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 179, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, సోమవారం - 05- ఆగష్టు - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## వాణిజ్య నౌకలపై దాడులు మొదలుపెట్టిన హూతీ తిరుగుబాటుదారులు



2

- హూతీ తిరుగుబాటుదారులు తిరిగి వాణిజ్య నౌకలపై దాడులు మొదలు
- ఒక నౌకపై క్షిపణి దాడి జరిగినట్లు బ్రిటన్ సముద్ర ఏజెన్సీ నివేదించింది

ఢిల్లీ : ఇరాన్ మద్దతుగల హూతీ తిరుగు బాటు దారులు తిరిగి వాణిజ్య నౌకలపై దాడులు మొదలుపెట్టారు.

## ఈనెల 13,14న జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సమావేశం...



2

అమరావతి: చెన్నయ్ నగరానికి తాగునీటిని అందించడంపై చర్చ ఈనెల 14వ తేదీన ఉదయం 11 గంటకు ఆన్‌లైన్ విధానంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కృష్ణా నదీయాజమాన్య సంస్థ సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందిజేసిన కేఆర్ఎంబీ మెంబర్ సెక్రటరీ రాయ్ పురే సాచారాన్ని తెలుగు రాష్ట్రాక పంపారు.

## శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్‌కు ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ

- రిజర్వాయర్ నుంచి 5లక్షల క్యూసెక్కులు దిగువకు
- సాగార్జున సాగర్ వద్ద ఇన్ ఫ్లో 3 లక్షల క్యూసెక్కులు
- నేడు సాగర్ గేట్లు ఎత్తేందుకు అధికారులు సన్నాహాలు



2

శ్రీశైలం : శ్రీశైలం జలాశయానికి ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి భారీగా వరద ఉధృతి పెరుగుతోంది.

# రాజధానిలో దొంగలు
# కీలక ఫైళ్లు మాయం!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ లో గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ముఖ్యంగా పెద్ద ఎత్తున భూములు చేతులు మారాయానే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండలానికో కుంభకోణం



జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో మద్యం, మైనింగ్ వ్యవహారాలకు సంబంధించి పలు ఫైళ్లు మాయమయ్యానని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మైనింగ్ శాఖకు సంబంధించి బస్తాలకొద్దీ ఫైళ్లు, దాక్యు మెంట్లను,

- వైసీపీ ప్రభుత్వం చేసిన అవినీతి, అక్రమాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది
- మండలానికో కుంభకోణం జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు
- నారా లోకేశ్ లక్ష్యంగా ఎన్నో కేసులను జగన్ ప్రభుత్వ హయాంలో నమోదు
- చంద్రబాబు, లోకేశ్ పై కేసులకు సంబంధించిన ఫైళ్లు ఇప్పుడు మాయమయ్యాయి

## 2029లోనూ మేమే వస్తాం... మీరు అక్కడే ఉంటారు



2

- ఎన్డీయే సంఖ్యాబలంపై విపక్షాల విమర్శలు
- ఎన్డీయే కూటమి ఐదేళ్లు పూర్తి చేసుకుంటుందని అమిత్ షా స్పష్టీకరణ
- మళ్లీ విపక్షంలో కూర్చునేందుకు సిద్ధంగా ఉండండి అంటూ వ్యాఖ్యలు

ఢిల్లీ: వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమి గెలుస్తుందని, ఇండియా కూటమి విపక్షంలోనే

## మనందరినీ ఏకం చేసే ఒక కల.. న్యూయార్క్ నుంచి సీఎం రేవంత్ సందేశం



2

ఢిల్లీ:?తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకురావడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ప్రారంభమైంది. ఇవాళ న్యూయార్క్ ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రి బృందానికి ఘన స్వాగతం లభించింది. అమెరికాతో పాటు దక్షిణ కొరియాలోనూ వారు పర్యటిస్తారు. "కీలకమైన న్యూయార్క్ నగరం నుంచే పెట్టుబడుల సాధన పర్యటన ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నాను. ప్రవాస భారతీయులైన ఇక్కడి మన తెలుగు సోదర సోదరీమణులు గుండెల నిండా ప్రేమ, ఆప్యాయతలతో మాకు స్వాగతం పలకడానికి విచ్చేశారు. మనందరినీ ఏకం చేసే ఒక కల.. తెలంగాణను మరింత గొప్పగా అభివృద్ధి చేసుకోవడం" అని ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. న్యూయార్క్ నగరం నుంచి మొదలైన

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ సంచలన ఆరోపణలు



2

- సర్కార్ ప్రకటన వెనుక పెద్ద భూదందా నడుస్తోంది
- 18 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు
- బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో దేశంలోనే అతిపెద్ద స్కాం

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూదందా కొనసాగుతోందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని

# రేషన్ కార్డులపై బిగ్ అప్ డేట్..
# వాళ్లకి మాత్రమే కొత్త కార్డులు..?



- రేషన్ కార్డుని కేవలం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే
- రేషన్ కార్డుల కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు
- రేషన్ కార్డు లేని వారు చాలా మంది ఈ పథకాలు పొందలేకపోతున్నారు
- తెలంగాణలో అమలవుతోన్న ఆరు గ్యారెంటీలు కూడా రేషన్ కార్డు ప్రధానం

హైదరాబాద్: మన దేశంలో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ముఖ్యమైనది రేషన్ కార్డు. అంతేకాక ఇది పేదలకు ప్రాణవాయువు లాంటి కూడా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అనేక పథకాలకు రేషన్ కార్డు కీలకం. దీని ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. తాము ప్రవేశపెట్టిన అనేక స్కీమ్ లకు మిగతా..2లో

2లో

## వైసీపీ తెచ్చిన మరో కీలక పథకం రద్దు!



అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో గత వైసీపీ ప్రభుత్వం ఇంటింటికీ రేషన్ పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రజలు రేషన్ కోసం చౌకడిపో దుకాణాలకు వెళ్లి తెచ్చుకునేవారు. అయితే అన్ని సేవలు ఇంటికే అనే రీతిలో వైసీపీ ప్రభుత్వం రేషన్ ను కూడా ఇంటింటికి అందజేయడంపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మొబైల్ డిస్పెన్సరీ యూనిట్లు (ఎండీయూ)లను అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకంలో ఎండీయూ వాహన డ్రైవర్, సంబంధిత రేషన్ డీలర్ ఆ వాహనంలో రేషన్ లబ్ధిదారుల వద్దకు వెళ్లి రేషన్ అందజేసేవారు. ఈ విధానంపైన రేషన్ డీలర్లు, ప్రజల నుంచి కూడా వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. నెలలో ఒక్కసారి రేషన్ దుకాణాలకు వెళ్లి తెచ్చుకోలేనంత బిజీగా ప్రజలు ఉన్నారా అనే ప్రశ్నలు ఉదయించాయి. అలాగే ఆ ఎండీయూ వాహనాలు కూడా వైసీపీ కార్యకర్తలకే దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో



2

## విశాఖ రైల్వే స్టేషన్ లో భారి అగ్ని ప్రమాదం

(విశాఖ) : విశాఖ రైల్వే స్టేషన్ లో ఆదివారం ఉదయం భారి అగ్ని ప్రమాదం సంభవించింది. ఉదయం 6.20 గంటలకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ లోని 4 వ నెంబర్ ప్లాట్ ఫారంకు చేరుకున్న కోర్బా - విశాఖపట్నం (18517) కోర్బా ఎక్స్ప్రెస్ లోని 4 ఎసి కోచ్ లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఉదయం 9:30 గంటలకు బి8 లో మిగతా..2లో

## కేంద్ర సర్కార్ మరో సంచలన నిర్ణయం.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు ఆమోదం!



2లో

# రేవంత్ వేటు ఎవరిపైన ?!

- 'తెలంగాణ శాసనసభ నుండి ఒక ఐదారుగురిని సస్పెండ్ చేస్తే అంతా సమసిపోతుంది'
- బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారినే సస్పెండ్ చేయడం రేవంత్ ఉద్దేశం అన్న వాదన వినిపిస్తున్నది.
- శాసనసభ సమావేశాలకు హాజరుకావడం లేదు అన్న అంశం మీద ప్రతిపక్ష నేత కేసీఆర్ ను కూడా సస్పెండ్ చేయాలి
- రేవంత్ శాసనసభకు రాకుండా చేసే ఐదారుగురు మంది శాసనసభ్యులు ఎవరు



హైదరాబాద్ : 'తెలంగాణ శాసనసభ నుండి ఒక ఐదారుగురిని సస్పెండ్ చేస్తే అంతా సమసిపోతుంది" అంటూ సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన వ్యాఖ్యల వెనక ఉద్దేశం ఏంటి ? అసలు రేవంత్ శాసనసభకు మిగతా..2లో

## వాణిజ్య నౌకలపై దాడులు మొదలుపెట్టిన హూతీ తిరుగుబాటుదారులు

మొదటి పేజి తరువాయి

శనివారం దక్షిణ యెమెన్‌లోని అడెన్‌కు తూర్పున 125 నాటికల్ మైళ్ల దూరంలో ఒక నౌకపై క్షిపణి దాడి జరిగినట్లు బ్రిటన్ సముద్ర ఏజెన్సీ నివేదించింది. అయితే ఈ ఘటనలో నౌకలో చిన్న అగ్నిప్రమాదం సంభవించగా అందులో ఉన్న వారు దానిని ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి నష్టం జరగలేదు, సిబ్బంది సురక్షితంగా ఉన్నారు. అలాగే, హూతీలు ల్యాండ్ అటాక్ క్రూయిజ్ క్షిపణి ని ప్రయోగించగా, దానిని విజయవంతంగా ధ్వంసం చేసినట్లు అమెరికా మిలిటరీ పేర్కొంది. గత కొంత కాలంగా సైలెంట్‌గా ఉన్నట్టు కనపించిన హూతీ తిరుగుబాటుదారులు, హమాస్ చీఫ్ హనియా హత్యతో ప్రతీకారంగా వాణిజ్య నౌకలపై దాడులు చేయడం మళ్లీ ప్రారంభించారు. ఇప్పటికే ఇజ్రాయెల్‌పైకి ఇరాన్, హిజ్బుల్లా గ్రూపు ప్రత్యక్ష దాడులు చేస్తున్న తరుణంలో ఇప్పుడు వారికి మద్దతుగా హూతీలు కూడా దాడులు చేయడం మొదలుపెట్టడంతో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొనేలా ఉన్నాయి. అంతర్జాతీయ జలాలను సురక్షితంగా ఉంచడానికి, నావిగేషన్ స్వేచ్ఛను రక్షించడానికి చర్యలు తీసుకుంటామని అమెరికా అధికారులు ప్రకటించారు. గత ఏడాది అక్టోబరులో ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య జరిగిన దాడి తర్వాత ఇరాన్-మద్దతుగల హూతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రం, గల్ఫ్ ఆఫ్ అడెన్‌లోని నౌకలను లక్ష్యంగా చేసుకుని డజన్ల కొద్దీ క్షిపణులు, డ్రోన్లతో దాడులను ప్రారంభించారు.

## ఈనెల 13,14న జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సమావేశం...

మొదటి పేజి తరువాయి

చర్చ ఈనెల 14వ తేదీన ఉదయం 11 గంటకు ఆన్‌లైన్ విధానంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో కృష్ణా నదీయాజమాన్య సంస్థ సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందిజేసిన కేఆర్ఎంబీ మెంబర్ సెక్రటరీ రాయ్ పురే సాచారాన్ని తెలుగు రాష్ట్రాక పంపారు. మరోవైపు గోదావరి యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశం ఈ నెల 13న జరగనుంది. సీతారామ ఎత్తిపోతల పథకం, సీతారామ బహుళార్థసాధక ప్రాజెక్టు పథకాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను గోదావరి నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ సమర్పించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 13న జీఆర్ఎంబీ భేటీకి హాజరుకావాలంటూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు జీఆర్ఎంబీ సమాచారం పంపింది. ఈనెల 6న జరగాల్సిన ఈ సమావేశాన్ని తెలంగాణ అభ్యర్థన మేరకు గోదావరి బోర్డు ఈనెల 13కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. మరోవైపు గోదావరి-కావేరీ నదుల అనుసంధానంపై తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలపై చర్చించేందుకు జాతీయ జలాభివృద్ధి సంస్థ ఈ నెల 9న ప్రత్యేక సమావేశం నిర్వహించనుంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో అథారిటీ చైర్మన్ భూపాల్‌సింగ్ నేతృత్వంలో సమావేశం కొనసాగనుంది. ఈ మేరకు ఎన్‌డబ్ల్యూడీఏ అధికారులు తెలంగాణ అధికారులకు సమాచారం అందించారు. జిసి రివర్ లింక్ ప్రాజెక్టును ఎక్కడ చేపట్టాలనే అంశంపై చాలా కాలంగా చర్చ సాగుతోంది. ముందుగా సమ్మక్కసాగర్ నుంచి, తర్వాత ఇచ్చంపల్లి నుంచి నీటిని తరలించేందుకు ప్రతిపాదనలు చేశారు. ఎన్‌డబ్ల్యుడిఎ బోర్డు సమావేశంలో, ఇంద్రావతి నుండి కూడా కొత్త తరలింపు ప్రతిపాదించబడింది. ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరాల నేపథ్యంలో 9న ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశం నిర్వహించి సందేహాలను నివృత్తి చేయాలని నిర్ణయించింది.

## శ్రీశైలం ప్రాజెక్టు నుంచి సాగర్‌కు ఉరకలెత్తుతున్న కృష్ణమ్మ

మొదటి పేజి తరువాయి

గంట గంటకూ నీటి మట్టం పెరుగుతూ జలాశయం నిండుకుండగా మారింది. ఎగువ ప్రాజెక్టుల నుంచి నాలుగు లక్షలకు పైగా క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతున్నది. దీంతో డ్యామ్ గేట్లు ఎత్తి 5 లక్షల క్యూసెక్కులకుపైగా విడుదల చేయడంతో నాగార్జునసాగర్‌కు కృష్ణమ్మ పరుగులు తీసున్నది. నాగార్జున సాగర్ కూడా నిండుకుండలా మారిపోతున్నది. దీంతో సాగర్ నుంచి కూడా నీటిని దిగువకు విడుదల చేయనున్నారు.

శ్రీశైలం, నాగార్జున సాగర్ వద్ద ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో వివరాలు ఇలా..

ఈ ఉదయం 7 గంటలకు శ్రీశైలం జలాశయానికి 4,06,236 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. ఔట్ ఫ్లో 5,50,731 క్యూసెక్కులగా ఉంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 882.2 అడుగులకు చేరింది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.81 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 200.2 టీఎంసీలు (92.77శాతం) గా ఉంది. శ్రీశైలం కుడి, ఎడమల జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నది. నాగార్జున సాగర్ విషయానికి వస్తే ఉదయం 9 గంటల సమయానికి నీటి మట్టం 572.7 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 263.35 (84.39) టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 3,14,409 క్యుసెక్కులుగా నమోదైంది. 35,409 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరో 19 అడుగుల మేర నీటి మట్టం చేరుకుంటే గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తారు. ఇన్ ఫ్లో ఇదే విధంగా కొనసాగితే రేపు సాయంత్రానికి సాగర్ గేట్లను ఎత్తే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రాజెక్టు అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ముందుగా కొంత మేర క్రస్ట్ గేట్లు పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు.

## 2029లోనూ మేమే వస్తాం... మీరు అక్కడే ఉంటారు

మొదటి పేజి తరువాయి

ఇండియా కూటమి విపక్షంలోనే కూర్చుంటుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. చండీగఢ్ లో మణిమజ్ర 24ఐ7 నీటి సరఫరా ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో అమిత్ షా ప్రసంగిస్తూ... 2029లోనూ మేమే అధికారంలోకి వస్తాం... మీరు మళ్లీ విపక్షంలోనే ఉండడానికి సిద్ధంగా ఉండండి అని వ్యాఖ్యానించారు. గత ఎన్నికలతో పోల్చితే ఇటీవలి ఎన్నికల్లో ఎన్డీయే బలం తగ్గడంపై విపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలకు అమిత్ షా పైవిధంగా బదులిచ్చారు. "కొన్ని సీట్లు వచ్చినందుకే గెలిచినట్టు భావించుకుంటున్నారు. గత మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సీట్లు వచ్చాయో... అంతకంటే ఎక్కువ సీట్లను బీజేపీ ఇటీవల ఎన్నికల్లో గెలుచుకుందన్న విషయం గుర్తించాలి. ప్రతిపక్ష కూటమి సాధించిన సీట్ల కంటే, ఎన్డీయే కూటమిలోని ఒక పార్టీ (బీజేపీ) సాధించిన సీట్లే ఎక్కువ అని వారికి తెలియడంలేదు. ప్రతిపక్షాలకు చెందిన మిత్రులకు ఓ విషయం చెబుతున్నాను... ఎన్డీయే సర్కారు ఐదేళ్లు పూర్తి చేసుకోవడమే కాదు... మళ్లీ అధికారంలోకి వస్తుంది. అందుకే విపక్షంలో ఉంటూ సమర్థంగా ఎలా పనిచేయాలో నేర్చుకోండి" అంటూ అమిత్ షా హితవు పలికారు. అంతేకాదు, ప్రతిపక్షాలు ఏదో మాట్లాడుతుంటాయి, అనిశ్చితి సృష్టించాలన్నదే ఆ పార్టీల ప్రయత్నం... మీరు ఆందోళన చెందవద్దు అంటూ బీజేపీ శ్రేణులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## వైసీపీ తెచ్చిన మరో కీలక పథకం రద్దు!

మొదటి పేజి తరువాయి



అంతకుముందు ప్రజలు రేషన్ కోసం చౌకడిపో దుకాణాలకు వెళ్లి తెచ్చుకునేవారు. అయితే అన్ని సేవలు ఇంటికే అనే రీతిలో వైసీపీ ప్రభుత్వం రేషన్ ను కూడా ఇంటింటికి అందజేయడంపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా మొబైల్ డిస్పెన్సరీ యూనిట్లు (ఎండీయూ)లను అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకంలో ఎండీయూ వాహన డ్రైవర్, సంబంధిత రేషన్ డీలర్ ఆ వాహనంలో రేషన్ లబ్ధిదారుల వద్దకు వెళ్లి రేషన్ అందజేసేవారు. ఈ విధానంపైన రేషన్ డీలర్లు, ప్రజల నుంచి కూడా వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. నెలలో ఒక్కసారి రేషన్ దుకాణాలకు వెళ్లి తెచ్చుకోలేనంత బిజీగా ప్రజలు ఉన్నారా అనే ప్రశ్నలు ఉదయించాయి. అలాగే ఆ ఎండీయూ వాహనాలు కూడా వైసీపీ కార్యకర్తలకే దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలపై దృష్టి సారించిన సంగతి తెలిసిందే, ఇందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఎండీయూ వాహనాలు, ఇంటింటికీ రేషన్ పంపిణీపై దృష్టి సారించారు. పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అధికారులతో వీటిపైన తాజాగా కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎండీయూ వాహనాల వల్ల ప్రభుత్వానికి లాభం లేదని.. నష్టాలే ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇంటింటికీ రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం వల్ల నష్టం జరుగుతోందని వెల్లడించారు. ఇంటింటికీ బియ్యం పంపిణీ చేయకుండా వీధి చివర వాహనాలను నిలిపి ఉంచుతున్నరని చెప్పారు. లబ్ధిదారులు అక్కడికి వచ్చి రేషన్ బియ్యం తీసుకుంటున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రూ. 9,260 వాహనాలు కొనుగోలు చేసిందని నాదెండ్ల మనోహర్ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. ఈ డోర్ టు డోర్ రేషన్ బియ్యం పంపిణీ పథకం కింద 1,844 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. ఈ వాహనాలను వైసీపీ నేతలు రాష్ట్రం నుంచి బియ్యాన్ని అక్రమంగా తరలించేందుకు ఏ విధంగా దుర్వినియోగం చేశారో సీఎంకు మంత్రి మనోహర్ వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని రేషన్ డీలర్లను ఎలా వినియోగించుకోవాలనే దానిపై త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# రాజధానిలో దొంగలు కీలక ఫైళ్లు మాయం!

మొదటి పేజి తరువాయి




ముఖ్యంగా పెద్ద ఎత్తున భూములు చేతులు మారాయానే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మండలానికో కుంభకోణం జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో మద్యం, మైనింగ్ వ్యవహారాలకు సంబంధించి పలు ఫైళ్లు మాయమయ్యానని ఇప్పటికే వార్తలు వచ్చాయి. మైనింగ్ శాఖకు సంబంధించి బస్తాలకొద్దీ ఫైళ్లు, డాక్యు మెంట్లను, రికార్డులను విజయవాడలోని అవనిగడ్డ వైపు తీసుకొచ్చి తగులబెట్టడం హాట్ టాపిక్ గా మారింది. మరోవైపు సాక్షాత్తూ రాజధాని అమరావతి ప్రాంతంలో కీలక ఫైళ్లు మాయమయ్యాయని టాక్ నడుస్తోంది. రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ (సీఆర్డీయే) కార్యాలయంలో కొన్ని ఫైళ్లు కనిపించడం లేదని అంటున్నారు. గత వైసీపీ ప్రభుత్వం.. రాజధానిలో అనేక అక్రమాలు, అవినీతి, కుంభకోణం చోటు చేసుకున్నాయంటూ చంద్రబాబు, నారా లోకేశ్, నారాయణ తదితరులపై కేసులు మోపింది. ఈ క్రమంలో స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ చంద్రబాబును అరెస్టు చేసింది. అలాగే చంద్రబాబు కుమారుడు నారా లోకేశ్ లక్ష్యంగా ఎన్నో కేసులను జగన్ ప్రభుత్వ హయాంలో నమోదు చేశారు. చంద్రబాబు, లోకేశ్ పై కేసులకు సంబంధించిన ఫైళ్లు ఇప్పుడు మాయమయ్యాయని తెలుస్తోంది. ఏపీ సీఆర్డీయే కార్యాలయంలో ముఖ్యమైన ఫైళ్లు మాయమయ్యాయని అంటున్నారు. 2014%-%19లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయిన ఆంధ్రప్రదేశ్ కు రాజధానిగా అమరావతిని ఖరారు చేశారు. అమరావతి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ (ఏపీ సీఆర్డీయే)ను ఏర్పాటు చేశారు. రాజధానికి సంబంధించిన తీసుకున్న నిర్ణయాలు, ఖర్చు చేసిన వ్యయం, వివిధ సంస్థలతో జరిగిన ఒప్పందాలు వంటి వివరాలన్నింటినీ ఫైళ్ల రూపంలో భద్రపరిచింది. ఈ క్రమంలో వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చాక ఏపీ సీఆర్డీయే కార్యాలయంలోని ఫైళ్లను స్వాధీనం చేసుకుందని సమాచారం. చంద్రబాబు, నారా లోకేశ్ లపై కేసుల నమోదే లక్ష్యంగా ఆ ఫైళ్లలో ప్రతి అంశాన్ని అణుఅణువూ పరిశీలించినట్టు తెలుస్తోంది. ఆ తర్వాత చంద్రబాబు, లోకేశ్, నారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తదితరులపై కేసులు నమోదు చేశారు. అయితే ఆ ఫైళ్లను తిరిగి సీఆర్డీయే కార్యాలయంలో అప్పగించలేదని తెలుస్తోంది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సీఆర్డీయే కార్యాలయంలో నాటి ఫైళ్ల కోసం చూడగా దొరకలేదని సమాచారం. 2014%-%19 మధ్య రాజధాని కోసం తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి సీఆర్డీయే కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఫైళ్ల కోసం ప్రయత్నించినట్టు తెలుస్తోంది. అయితే అక్కడ ఫైళ్లు మిస్సయ్యాయని చెబుతున్నారు. రాజధాని అమరావతికి సంబంధించి వివిధ నిర్మాణాల డిజైన్లు, పూర్తయిన నిర్మాణాలు, ఇంజనీరింగ్, ప్రణాళిక, రెవెన్యూ తదితర విభాగాల ఫైళ్లు కనిపించడం లేదని చెబుతున్నారు. ఈ ఫైళ్లను గత ప్రభుత్వం విచారణ పేరుతో తీసుకుందని అధికారులు పేర్కొంటున్నారు, ఈ విషయం మంత్రి నారాయణ దృష్టికి కూడా వెళ్లిందని అంటున్నారు.

## రేషన్ కార్డులపై బిగ్ అప్ డేట్.. వాళ్లకి మాత్రమే కొత్త కార్డులు..?

మొదటి పేజి తరువాయి



అంతేకాక ఇది పేదలకు ప్రాణవాయువు లాంటి కూడా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే అనేక పథకాలకు రేషన్ కార్డు కీలకం. దీని ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. తాము ప్రవేశపెట్టిన అనేక స్కీమ్ లకు లబ్ధిదారులను ఎంపిక చేస్తాయి. మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆరోగ్య శ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, ప్రభుత్వం మంజూరు చేసే ఇల్లు కావాలంటే రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాల్సిందే. రేషన్ కార్డుని కేవలం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మాత్రమే ఇస్తారు. ఇది ఇలా ఉంటే.. తెలంగాణలో ఎంతో మంది కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలం నుంచి ఎదురు చూస్తున్నారు ఈ క్రమంలో కొత్త కార్డులకు సంబంధించి ఓ బిగ్ అప్ డేట్ వచ్చింది. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దా.. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నసంగతి తెలిసింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాక ముందు నుంచి చాలా కాలంగా కొత్త రేషన కార్డులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తుందని ఎంతో మంది ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడిన దగ్గర నుంచి రేషన్ కార్డుల కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొందాలంటే.. ఈ కార్డే ప్రామాణికంగా మారింది. అలానే తెలంగాణలో అమలవుతోన్న ఆరు గ్యారెంటీలు కూడా రేషన్ కార్డు ప్రధానం మారింది. ఉచిత కరెంట్, 500 రూపాయలకు గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ రేషన్ కార్డే కీలకం. అందుకే కొత్త రేషన్‌కార్డుల కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. దీనిపై తాజాగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. కొత్త రేషన్ కార్డులపై ప్రత్యేక కమిటీ వేశామని, విధివిధానాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. రేషన్ కార్డు లేని వారు చాలా మంది ఈ పథకాలు పొందలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి.. అర్హులైన లబ్ధిదారలకు నుంచి అప్లికేషన్లు తీసుకోనుంది.కొత్తగా పెళ్లైన వారికి, పాత కార్డుల నుంచి వేరైన వారికి, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి సొంతిళ్లు కొనుగోలు చేసిన వారికి కొత్త కార్డులు ఇచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం కొత్త రేషన్ కార్డుల జారీకి కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ వేసిందని, కార్డుల జారీపై త్వరలోనే విధివిధానాలు రూపొందిస్తామన్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ నెలఖరు నాటి నుంచి కొత్తగా రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించే ఆలోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కొత్త రేషన్ కార్డుల కోసం ఎంతో మంది ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నారు.

# రేవంత్ వేటు ఎవరిపైన ?!

మొదటి పేజి తరువాయి



సీఎం రేవంత్ రెడ్డి శాసనసభలో చేసిన వ్యాఖ్యల వెనక ఉద్దేశం ఏంటి ? అసలు రేవంత్ శాసనసభకు రాకుండా చేసే ఐదారుగురు మంది శాసనసభ్యులు ఎవరు ? అన్నది తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారినే సస్పెండ్ చేయడం రేవంత్ ఉద్దేశం అన్న వాదన వినిపిస్తున్నది. శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ పార్టీ నుండి ధీటైన ప్రశ్నలు, సమాధానాలు వస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి సీఎం రేవంత్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి, కోమటిరెడ్డి సోదరులు మినహా మిగిలిన మంత్రులు తమ శాఖల అంశాల మీదనే స్పందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ వాదనకన్నా బీఆర్ఎస్ వాదన ప్రజల్లోకి బలంగా వెళ్తుందన్న భావన కాంగ్రెస్ పార్టీలో, రేవంత్ లో ఉంది. గతంలో శాసనసభ, శాసనమండలి సభ్యుల ఉమ్మడి సమావేశంలో గవర్నర్ నరసింహన్ ప్రసంగిస్తున్న సమయంలో కాంగ్రెస్ శాసనసభ్యులుగా ఉన్న కోమటిరెడ్డి, సంపత్ కుమార్ లు హెడ్ ఫోన్లను విసిరికొట్టి దాడి చేయడంతో గవర్నర్ పక్కన ఉన్న అప్పటి శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ కు దెబ్బతగిలింది. దీంతో వారిద్దరిని సమావేశాల నుండి పూర్తిగా బహిష్కరించారు. దానిని ఆసరాగా చేసుకుని శాసనసభ సమావేశాలలో బలంగా వాణిని వినిపిస్తున్న కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులను సభ నుండి పూర్తిగా సస్పెండ్ చేస్తే బీఆర్ఎస్ వాదన బలహీనపడుతుంది అన్న ఆలోచనలో రేవంత్ ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో శాసనసభ సమావేశాలకు హాజరుకావడం లేదు అన్న అంశం మీద ప్రతిపక్ష నేత కేసీఆర్ ను కూడా సస్పెండ్ చేయాలన్న మరో ఆలోచన కూడా ఉన్నట్లు తెలుస్తుంది. అయితే సభలో ఎక్కడా బీఆర్ఎస్ నేతలు నిరసన తెలియజేయడం తప్ప దాడులకు యత్నించిన దాఖలాలు లేవు. స్పీకర్ విచక్షణ పరిధిలోనే సస్పెన్షన్ అవకాశం ఉంటుంది. మరి రేవంత్ మాటల వెనక అంతరార్థం ఏమిటి ? ఎవరిని సస్పెండ్ చేస్తారు ? ఎంతకాలం సస్పెండ్ చేస్తారు ? అన్న చర్చ రాజకీయ వర్గాలలో జోరుగా సాగుతున్నది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ సంచలన ఆరోపణలు

మొదటి పేజి తరువాయి



కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఆదివారం మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో బోనాల ఉత్సవాలకు బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం ను ఫోర్త్ సిటీగా మారుస్తామనే సర్కార్ ప్రకటన వెనుక పెద్ద భూదందా నడుస్తోందన్నారు. కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే అగ్గువకు కొని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ మాదిరిగానే భూదందాతో వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు ఫోర్త్ సిటీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. దీనివల్ల కాంగ్రెస్ నేతలకు తప్ప ప్రజలకు పెద్దగా ప్రయోజనం లేదని, పెద్ద ఎత్తున ఆస్తులు సంపాదించేందుకు భూ దందాను తెరపైకి తేవడమే కాకుండా మహేశ్వరం కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకుడికే భూములను సేకరించే బాధ్యతను అప్పగించారని ఆరోపించారు.

భూమాతను భూమేతకు..

ధరణి పేరును భూమాతగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. భూమాతను భూమేతకు ఉపయోగించుకునేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో దేశంలోనే అతిపెద్ద స్కాం జరిగిందని, తెలంగాణ ఏర్పడిన నాటికి రాష్ట్రంలో 24 లక్షల అసైన్డు భూములుంటే నేడు ఆ భూములు ఐదు లక్షలకు ఎలా తగ్గాయన్నారు. ధరణి పేరుతో బీఆర్ఎస్ లీడర్లు భుములు దండుకున్నారని, రిజిస్ట్రేషన్లు చేయించుకున్న వివరాలేవి? వాటిని ఎందుకని రేవంత్ సర్కారు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ధరణిని అడ్డుపెట్టుకుని దోచుకున్నారని ఎన్నికలకు ముందు చెప్పిన కాంగ్రెస్ నేతలు ఈ విషయంపై ఎందుకు విచారణ జరిపించడం లేదు? అధికారంలోకి రాగానే ధరణిపై ఐదుగురు సభ్యులతో వేసిన కమిటీ నివేదిక ఏది? ధరణి పేరుతో దోపిడీ చేసిన దోషులెవరో ఎందుకు తేల్చడం లేదు? ధరణిపై వేసిన కమిటీ బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ నేతలు ఏ విధంగా దోచుకోవాలా? అనే అంశంపై రహస్య నివేదిక ఇచ్చినట్లు ఉందన్నారు. అందుకే ఫోర్త్ సిటీ, భూమాత పేరుతో భూములను దోచుకునేందుకు కాంగ్రెస్ నేతలు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ధరణి భూముల అన్యాక్రాంతంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రుణమాఫీ 18 లక్షల మంది రైతులకు మాత్రమే

ఇప్పటి వరకు 18 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని మండిపడ్డారు. లక్ష లోపు రుణం తీసుకున్న రైతుల సంఖ్య గత ప్రభుత్వ హయాంలోనే 36 లక్షల మంది ఉంటే.. లక్షన్నర లోపు రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్య 18 లక్షలు దాటకపోవడం విడ్డూరమన్నారు. రుణమాఫీ సహా 6 గ్యారంటీల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఫైర్ అయ్యారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని బీజేపీ పోరుబాటకు సిద్ధమవుతోందని, ఈ మేరకు కార్యాచరణ రెడీ అవుతోందని బండి స్పష్టంచేశారు.

## విశాఖ రైల్వే స్టేషన్ లో భారి అగ్ని ప్రమాదం

మొదటి పేజి తరువాయి

ఉదయం 6.20 గంటలకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ లోని 4 వ నెంబర్ ఫ్లాట్ ఫారంకు చేరుకున్న కోర్బా - విశాఖపట్నం (18517) కోర్బా ఎక్స్ప్రెస్ లోని 4 ఎసి కోచ్ లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఉదయం 9:30 గంటలకు బి8 లో ప్రారంభమైన మంటలు బి6, బి7, ఎం1 కోచ్ లకు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదం లో బి8 , బి6, బి7, ఎం1 కోచ్ లు పూర్తిగా దగ్ధం అయ్యాయి. రైలు స్టేషన్ లో ఆగి ఉన్న సమయం లో ప్రమాదం సంభవించడం తో ప్రాణ నష్టం తప్పింది. సకాలంలో స్పందించిన విశాఖపట్నం సిటి పోలీస్ , జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ , అగ్ని మాపక సిబ్బంది 4 ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న విశాఖపట్నం సిటీ జాయింట్ పోలీస్ కమిషనర్ ఫకిరప్ప , డిఆర్ఎం సౌరవ్ ప్రసాద్ పరిస్థితి ని సమీక్షిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ రైలు ఈ రోజు మధ్యాహ్నం విశాఖపట్నం -నుండి కడప వెళ్ళవలసిన తిరుమల ఎక్ష్ప్రెస్ గా తెలుస్తుంది.

## కేంద్ర సర్కార్ మరో సంచలన నిర్ణయం.. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు ఆమోదం!

ఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వక్ఫ్ బోర్డు అధికారాలను కుదించే సవరణ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపినట్లుగా తెలుస్తోంది. ఓ జాతీయ మీడియా? సంస్థ సమచారం మేరకు.. శుక్రవారమే కేబినెట్ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు మూకుమ్మడిగా ఆమోదం తెలిపారని టాక్. అయితే, త్వరలోనే పార్లమెంటులో అందుకు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టనున్నారు. వక్ఫ్ చట్టం (1954)లో 40కి పైగా సవరణలను తాజ్ఞాగా కేంద్ర ప్రభుత్వం చేర్చబోతున్నట్లుగా తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా మిలిటరీ, రైల్వే సంస్థల తరువాత మూడో అతి పెద్ద భూ యజమాని (సుమారు 9.4 లక్షల ఎకరాలు) వక్ఫ్ బోర్డే కావడం గమనార్హం.

## మనందరినీ ఏకం చేసే ఒక కల.. న్యూయార్క్ నుంచి సీఎం రేవంత్ సందేశం

మొదటి పేజి తరువాయి



వ్యాపారాత్మక భాగస్వామ్యం చేసుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ప్రారంభమైంది. ఇవాళ న్యూయార్క్ ఎయిర్ పోర్టులో ముఖ్యమంత్రి బృందానికి ఘన స్వాగతం లభించింది. అమెరికాతో పాటు దక్షిణ కొరియాలోనూ వారు పర్యటిస్తారు. "కీలకమైన న్యూయార్క్ నగరం నుంచే పెట్టుబడుల సాధన పర్యటన ప్రారంభించడం సముచితంగా భావిస్తున్నాను. ప్రవాస భారతీయులైన ఇక్కడి మన తెలుగు సోదర సోదరీమణులు గుండెల నిండా ప్రేమ, ఆప్యాయతలతో మాకు స్వాగతం పలకడానికి విచ్చేశారు. మనందరినీ ఏకం చేసే ఒక కల.. తెలంగాణను మరింత గొప్పగా అభివృద్ధి చేసుకోవడం" అని ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. న్యూయార్క్ నగరం నుంచి మొదలైన ఈ పెట్టుబడుల సాధన పర్యటనలో రాబోయే 10 రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలోని వివిధ నగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార ప్రముఖులతో సమావేశాలు, చర్చలు జరగనున్నాయి. కాగా, ముఖ్యమంత్రి నాయకత్వంలోని బృందంలో పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పలువురు ఉన్నతాధికారులు భాగమవుతారు. సీఎం పర్యటనలో భాగంగా ఇవాళ (సమయం 3:00 గంటలకు) న్యూజెర్సీలో ప్రవాస తెలంగాణ ప్రజలతో జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది.

# తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వర్కింగ్



## ప్రెసిడెంట్ గా గనవేని మల్లేష్ యాదవ్

మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామాజిక సేవకుడు యువతకు స్ఫూర్తి ప్రదాత జాతీయ నంది అవార్డు గ్రహిత మరియు లైఫ్ టైం అచీవ్మెంట్ నేషనల్ అవార్డు గ్రహిత,గనవేని మల్లేష్ యాదవ్ నియామకం అయ్యారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ కమిటీ నిర్ణయం మేరకు మల్లేష్ యాదవ్ ని ఆ సంస్థ యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించి నియామక పత్రాన్ని అందించారు.. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ అప్పగించిన బాధ్యతలను చిత్త శుద్ధితో అంకిత బావంతో సంస్థ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంస్థని రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు పాటు పడతానని అన్నారు.. తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నన్ను నియమించిన సంస్థ జాతీయ చైర్మన్ బ్రహ్మశ్రీ ఫ్లోజ్ రాజ్ కుమార్ కి జాతీయ అధ్యక్షులు రంగిశెట్టి రమేష్ కి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వలబోజు మోహన్ రావ్ కి మల్లేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలియ చేశారు ..

## శంషాబాద్ పెద్ద గోల్కొండ ఓ ఆర్ ఆర్ జంక్షన్ వద్ద

# భారీగా గంజాయి పట్టివేత






శంషాబాద్ (గౌతమ్ న్యూస్): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల్ ఓఆర్ఆర్ పెద్ద గోల్కొండ వద్ద ఎస్వోటీ పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. ఒక కంటైనర్ లో 800 కేజీల గంజాయిని తరలిస్తుండగా పట్టుకున్న పోలీసులు. వీటి విలువ దాదాపు 2 కోట్ల 94 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. సైబరాబాద్ ఎస్వోటీ డీసీపీ డి. శ్రీనివాస్ పర్యవేక్షణ లో శంషాబాద్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ శోభన్ కుమార్, కేఎస్ రావు ఏసీపీ శంషాబాద్, శివకుమార్ ఇన్స్పెక్టర్ శంషాబాద్, ఎస్వోటి బాలానగర్, మరియు టీం పాల్గొని చాకచక్యంగా గంజాయి తరలిస్తున్న డీసీఎం కంటైనర్ ను పట్టుకున్నారు. డీసీఎం కంటైనర్ డ్రైవర్ను పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తున్నారు.

# కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిపై కూనంనేని ప్రత్యేక నజర్

### రూ. 1.36కోట్ల నిధులతో ఆస్పత్రి అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు శ్రీకారం.

### తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల శాశ్వత పరిస్కారానికి అడుగులు పడుతున్నాయి, ఆస్పత్రిపై ప్రత్యేక ద్రుష్టి సారించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రత్యేక చొరవతో రూ. 1.36కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు తక్షణమే పనులు ప్రారంభించి పూర్తిచేయాలని ఆర్ అండ్ బి, మున్సిపల్ శాఖ, వైద్య శాఖ అధికారులను ఆదివారం ఆదేశించారు. ఆస్పత్రిలో విద్యుత్ సరఫరాకు సంబందించిన మరమ్మతులకు రూ. 38లక్షలు కేటాయించారు. ఆస్పత్రి మరమ్మతులు, డయాలసిస్ కేంద్రం, ఆపరేషన్, ఐసియు గదుల పూర్తిస్థాయి మరమ్మతులు, సౌకర్యాల కల్పనకు రూ. 50లక్షలు, పారిశుద్ధ్య సమస్య పరిస్కారానికి డ్రైనేజి నిర్మాణం, ఇతర మరమ్మతులకు రూ. 48లక్షలు మంజూరు కాగా ఈ నిధులతో తక్షణమే పనులు ప్రారంభం కానున్నాయి. ఆస్పత్రిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు కూనంనేని తెలిపారు. మంజూరైన రూ. 48లక్షల నిధులతో ఆస్పత్రి మరమ్మత్తులు, డ్రైనేజి నిర్మాణం చేపట్టనుండగా మరికొంత నిధులు మంజూరి సాధించి పూర్తిస్థాయిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం చేపట్టనున్నారు. త్వరలో పనులు పూర్తిచేయించి ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూనంనేని తెలిపారు.

# అరబిందో కంపెనీ టెండర్ రద్దు చేయాలి

### కోయగూడెం ఓసి-3 బ్లాక్ సింగరేణి సంస్థకు కేటాయించాలి.- సిపిఎం డిమాండ్.



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): అరబిందో కంపెనీకి కేటాయించిన టెండర్ రద్దు చేసి కోయగూడెం ఓసి-3 బ్లాక్ ను సింగరేణి సంస్థకు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, ఆదివారం నాడు సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి పరిరక్షణ యాత్ర కోయగూడెం ఓసి కి చేరుకుంది,ఈ సందర్భంగా అరబిందో కంపెనీకి కేటాయించిన కోయగూడెం ఓసి-3 బ్లాక్ ను వారు పరిశీలించారు, అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఫిట్ మీటింగ్ లో వారు మాట్లాడుతూ బొగ్గు గనుల వేలాన్ని నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు బ్లాకులను కేటాయించకుండా వేలం వేయడాన్ని తీవ్రంగా ఖండించారు, కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సింగరేణి సంస్థ ప్రైవేటీకరించడం లేదని చాలా తెలివిగా మాట్లాడుతున్నాడని విమర్శించారు, తెలంగాణ రాష్ట్రం లో ఉన్న బొగ్గు గనులను కేటాయించి సింగరేణి ని కాపాడుకోవాల్సిన కిషన్ రెడ్డి , సింగరేణి కి , తెలంగాణ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేశాడని అన్నారు, తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, తెలంగాణ రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థకు బొగ్గు గనులు కేటాయించాలని పోరాటం చేయాలని కోరారు, బిజెపి ప్రభుత్వానికి వత్తాసుపలికే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని విమర్శించారు, తెలంగాణ రాష్ట్రం లో ఉన్న కార్మికులు, కార్మిక,ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ఐక్యంగా సింగరేణి సంస్థ పరిరక్షణకు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, కుంజ రమేష్, బానోత్ చందర్, బాలక్రిష్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు.....జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: సోమవారం (ఆగష్టు 5 వ తేదీన ) కలెక్టరేట్ లో జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ప్రజలను కోరారు. తిరిగి వచ్చే సోమవారం యథావిధిగా ప్రజావాణి ఉంటుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# నందిగామ నియోజకవర్గ నాగార్జునసాగర్ ఎన్.యస్.పి.క్వార్టర్స్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ.నెం - 12 . లో ప్రైవేటు కార్యాలయాల ఏర్పాటు... నియోజకవర్గ రైతుల ఆగ్రహం

నందిగామ (గౌతమ్ న్యూస్): ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో గల రైతు బజార్ దగ్గర ఉన్న నాగార్జునసాగర్ ఎన్.ఎస్పి. క్వార్టర్స్ లో గల స్థలం లో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడం కోసం క్వార్టర్స్ లో ఉన్న భవనాలలో ప్రైవేటు కార్యాలయాలను ఏర్పాటు చేసుకున్నారు ప్రభుత్వ ఉద్దేశం ప్రకారం నాగార్జునసాగర్ డ్యాం కాలువలు కలిగిన ఎన్ఎస్పి. క్వార్టర్స్ ను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు నివాసాలకు వారి కార్యాలయాల ఏర్పాటుకు, ఎన్ఎస్పీ . కాలువల పరిధిలోగల నందిగామ నియోజకవర్గ ఆయకట్టు రైతుల సమస్యల పరిష్కారం కోసం , రైతులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం కోసం కేటాయించటం జరిగింది అయితే దీనిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ సొంత కార్యకలాపాలకు కార్యాలయాలుగా వినియోగించుకుంటున్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ డిస్ట్రిబ్యూటరీ కమిటీ నెం.12 (న్సప్ ). క్వార్టర్స్ లో విలేకరుల కార్యాలయం, కళాకారుల భవన కార్యాలయం, నూతనంగా విశ్వబ్రాహ్మణుల కార్యాలయాలు తదితర ప్రైవేటు కార్యాలయాలు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకోవడం ఏమిటని నందిగామ నియోజకవర్గ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే ఈ స్థలాన్ని ఒకపక్క రైతు బజారు, అన్న క్యాంటీన్ తదితర వాటికి ఉపయోగించుకుంటున్నారు ఇంకా ఉన్న కొద్దిపాటి క్వార్టర్స్




భవనాలను కూడా ప్రైవేటు కార్యకలాపాలకు , ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వటం ఏమిటని సంబంధిత శాఖ ల అధికారులపై నాగార్జునసాగర్ యన్.యస్.పి. నందిగామ నియోజకవర్గ పరిధిలోగల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రాతిపదికన ప్రైవేట్ వ్యక్తులకు ఎన్ఎస్పి. క్వార్టర్స్ భవనాలను కేటాయించారని సంబంధిత నాగార్జునసాగర్ నందిగామ నియోజకవర్గ ఎన్ఎస్పి. నీటి పారుదల శాఖ అధికారులను నందిగామ నియోజకవర్గ రైతులు ప్రశ్నిస్తున్నారు ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్.ఎస్పి. క్వార్టర్స్ లో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు కార్యాలయాలను తొలగించి నందిగామ నియోజకవర్గ ఎన్.ఎస్పి. ఆయకట్టు రైతులకు వారి సమస్యల పరిష్కారం కోసం సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి మరియు ఎన్ఎస్పి. అధికారుల కార్యాలయాలకు




ఉపయోగించుకోవటానికి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని నందిగామ నియోజకవర్గ పరిధిలోగల ఎన్ఎస్పి. ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు

# ప్రారంభమైన శ్రావణమాసం!!

### నిష్టతో మహిళ లోకం!!

### మూడుముళ్ల బంధానికి ముహూర్తం!!

### కిటకిటలాడుతున్న దేవాలయాలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): శ్రావణమాసం ప్రారంభమైన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలో సందడే సందడి నెలకొన్నది హిందువులకు పవిత్రమైన శ్రావణమాసం నేటి సోమవారం నుంచి ప్రారంభం కానుంది వచ్చేనెల రెండు వరకు నెల రోజులపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు శ్రావణ మాసాని ఆరాధ్య మాసంగా పూజిస్తూ దైవభక్తితో నిష్టతో మహిళలోకం ఈ మాసాని గడుపుకుంటారు, ముఖ్యంగా శ్రావణమాసంలో మూడుముళ్ల బంధానికి ముహూర్తం ఖరారు కానుంది కొత్త దంపతులకు ఈ మాసం ఎంతో పవిత్రమైన మాసంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని



ప్రజలు భావిస్తుంటారు, సోమవారం ప్రారంభం కానున్న శ్రావణమాసం శివునికి అభిషేకాలు మంగళవారం మంగళ గౌరీ వ్రతం బుధవారం విటులుడి కి వ్రతాలు, గురువారం నాగుల చవితి సందర్భంగా నాగులకు పాలు పోయడం నవ దంపతులు సంతాన సౌభాగ్యం కలగాలని వేడుకుంటూ నాగుల చవితిని ఘనంగా జరుపుకుంటారు, ప్రతి శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు శనివారం




హనుమంతుని పూజలు వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక ఆరాధ్యన నైవేద్యాలు పూజ కైంకర్యాలు నిర్వహిస్తూ భక్తిశ్రద్ధల మధ్య హిందూ సమాజం ఎంతో ఘనంగా వైభవంగా ఈ మాసాని జరుకుపోవడం విశేషం, ఈ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతం గా భావిస్తూ ప్రతి ఒక్కరు వరలక్ష్మి వ్రతాలను నిర్వహిస్తూ పూజలు చేస్తుంటారు, నిత్యం దైవారాధన చేస్తున్న మహిళలు నిష్టతో ఉంటూ తమ కుటుంబం బాగుండాలని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని వేడుకుంటూ పూజలు నిర్వహిస్తుంటారు, ఈ శ్రావణమాసం ముఖ్యంగా కొత్త వివాహాలు, పెళ్లిళ్ల పేరంటాలు, గృహప్రవేశాలు, అనేక శుభకార్యాలకు శుభ మాసంగా చెప్పవచ్చు, అత్యంత అనువైన మాసంగా సంవత్సరంలో ఈ శ్రావణ మాసానికి ఒక






ప్రత్యేకత ఉంది, నూతన దంపతులు వరలక్ష్మి వ్రతాలతో పాటు ఉపవాస దీక్షలు నిర్వర్తిస్తూ దైవభక్తిలో మునిగి తేలుతుంటారు, ముట్ట మీద శ్రావణమాసం సందర్భంగా సోమవారం నుంచి తెలంగాణలోని ప్రసిద్ధిగాంచిన ఆలయాలతో పాటు పురాతనమైన ఆలయాలలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఆలయాలన్నీ కూడా కిటకిటలాడుతుంటాయి, ఈ మాసంలో మద్యపానం, మాంసాహారానికి అత్యధిక ప్రీతిపాతులు దూరంగా ఉంటారు, శ్రావణ మాసాన్ని గురించి గౌతమ్ న్యూస్ ప్రత్యేక కథనం మీకు అందించడం శుభ సూచికగా భావిస్తూ అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని ప్రార్థిస్తున్నాం,

# సరళ సాగర్ ప్రాజెక్టును పర్యాటక ప్రాంతంగా మారుస్తా!!

### రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర నియోజకవర్గం లో టూరిజం డెవలప్మెంట్ లో భాగంగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు ఆసియా ఖండంలోనే ప్రఖ్యాతిగాంచిన సైఫాన్ సిస్టం కలిగిన సరళ



సాగర్ ప్రాజెక్టును సందర్శించిన టూరిజం అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీ. జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి , ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా. వంశీచంద్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి శ్రీ. సంపత్ కుమార్ ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన ఎమ్మెల్యేలు..షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుడ్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్






రెడ్డి,అచ్చం పేట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ , వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి , గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే ప్రఖ్యాతిగాంచిన సరళ సాగర్ ప్రాజెక్టును గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు, సరళ సాగర్ ప్రాజెక్టు ను పర్యాటక ప్రాంతంగా మారుస్తామని..ఇక్కడ ఏకో పార్కును, బోటింగ్ సిస్టన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరయ్యారు, అనంతరం కోయిల సాగర్ ప్రాజెక్టును కూడా సందర్శించారు, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు,

# కురుమూర్తి స్వామిని దర్శించుకున్న మంత్రి జూపల్లి, ఎంపీ మల్లు రవి

### దేవరకద్రలో కాంగ్రెస్ పార్టీ నాయకుల పర్యటనలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని. దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గ



లో గల అమ్మపురం గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర కురుమూర్తి స్వామి నీ ఆదివారం కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దర్శించుకున్నారు, ఈ





సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు,తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ మల్లు రవి ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ గారు ఏఐసిసి జనరల్ సెక్రెటరీ వంశీ చందర్ రెడ్డి గారు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఎక్స్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గారు గద్వాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గద్వాల ఇన్చార్జి సరిత అమ్మగారు అందరు కలిసి కురుమూర్తి స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం జరిగింది , అనంతరం ఆసియా ఖండంలోని అతిపెద్ద సైఫన్ సిస్టం కలిగిన సరళ సాగర్ ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు యొక్క స్థితిగతులు రాబోయే రోజుల్లో చేయవలసిన అభివృద్ధి అనేక విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు, ఈ కార్యక్రమంలో వనపర్తి , దేవరకద్ర నియోజకవర్గాలలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు,

## మానుకోటలో ఘనంగా స్నేహితుల దినోత్సవం



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బాల్యమిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్న బాల్యమిత్రులు. ఆదివారం ఫ్రెండ్షిప్ డే సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నాటి కంకర బోర్డ్ ఎల్బి స్కూల్ ల బాల్యమిత్రులు అందరూ కలిసి నేడు ఘనంగా స్నేహితుల రోజు దినోత్సవం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకొని పాత స్మృతులు నెమరు వేసుకొని స్నేహానికి వెల కట్టలేమని ప్రపంచంలో అన్నింటికన్నా స్నేహం గొప్పదని మాట్లాడుకున్నారు. మంచి స్నేహితుడు ఉంటే కష్టాలు అన్ని మర్చిపోతామని ఒకరినొకరు తమ కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మిత్రులందరికీ ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ స్నేహితుల దినోత్సవ కార్యక్రమంలో బి.అజయ్ సారధి రెడ్డి, చిట్యాల జనార్ధన్, మాడిశెట్టి సూర్య ప్రకాష్, ఆకుల కిషోర్, ఎండి ఆజాం, ఎం.శ్రీనివాస్, ఇఫ్తకార్,, పెండ్యాల రఘునాథ్, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, రవీందర్ ఉన్నారు.

## గుండ్ల పోచంపల్లి లో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (గౌతమ్ న్యూస్): మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ లో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు జరుపుకున్నారు, ఎమ్మార్పీఎస్ నాయకులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో చిన్నారులు ఫ్రెండ్షిప్ డే వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా చిన్ననాటి నుంచి మిత్ర బృందాన్ని తయారు చేసుకొని భావి తరాలకు బాసటగా నిలవాలని మిత్రుని మించిన స్నేహం మరొకటి లేదని ఇందుకోసం చిన్న పిల్లలు ఇప్పటినుంచి తమ బాల్యమిత్రాన్ని మరచిపోకుండా భావితరాలకు అందించాలని లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహించుకున్నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు భానుచందర్ అన్నారు, ఈ సందర్భంగా చిన్నారులు ఒకరికి ఒకరు ఫ్రెండ్షిప్ డే బ్యాండ్



చేతులకి కట్టుకొని లక్ష్యాన్ని సాధిస్తామని స్నేహాని కంటే మించింది మరొకటి లేదని ఇప్పటికైనా కలిసిమెలిసి స్నేహపూర్వకంగా ముందుకు సాగుతామని చిన్నారులు ఈ సందర్భంగా శపథం చేశారు, ఈ కార్యక్రమం గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలోని ఐదో వార్డులో ఘనంగా నిర్వహించినట్లు కుండ భాను చందర్ తెలిపారు,

## స్నేహితులున్న జీవితం అద్భుతం

### త్యాగానికి అర్థమే స్నేహం...స్నేహితుల దినోత్సవం.





మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1992-93 సంవత్సర విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. చిన్న తనంలో చేసిన అల్లరిని గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. మరణం లేనిది, మరపు రానిది స్నేహం అని స్నేహితుడు తోడుంటే అన్ని ఉన్నట్లే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మహమ్మద్ అజీమ్, గుర్రాల సుధాకర్, వెలగందుల సంతోష్, ద్యావనపెల్లి రమేష్, గుంటుక మహేశ్వర్,ద్యావనపెల్లి ప్రసాద్, అన్నం నాగరాజు, ఇబ్రహీం, నయీమ్, శ్రీనివాస్, నడిమెట్ల శ్రీనివాస్, ఏకాంబరం, భూమేశ్వర్, వెంకటేష్, సత్యనారాయణ, రామచంద్రం, లక్ష్మీ నరసయ్య, అజీజ్ తదితరులు పాల్గొన్నారు

## సోమవారం జరిగే ప్రజావాణి రద్దు



### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : ఈ నెల 05 వ తేదీ అనగా నేడు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో జిల్లా అధికారులు అందరూ పాల్గొననున్నారు. కావునసోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కాబట్టి అధికారులు అందుబాటులో ఉండరని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని కలెక్టర్ పేర్కొన్నారు.

## కోరుకొండ-పోస్ట్ ఆఫీస్ సెంటర్ బైపాస్ రోడ్డు మరమ్మత్తులు చేపట్టండి

### సింగరేణి సిఎండి ని కలిసి రిప్రజెంటేషన్ అందించిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : బొగ్గు రవాణా చేస్తున్న టిప్పర్ లారీలతో అధ్వాహ్నంగా మారిన ఇల్లందు ఆర్ అండ్ బి రోడ్డులు కలిపే కారుకొండ-పోస్ట్ ఆఫీస్ వరకు వున్నా సింగరేణి రోడ్డును తక్షణమే పునర్నిర్మించాలని, అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేపట్టాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ బలరాంను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. సింగరేణి భవన్లో సిఎండిని కలిసిన కూనంనేని వినతిపత్రం అందించి సమస్యను వివరించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ నిత్యం వందలాదిగా బొగ్గు టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు ధ్వంసమై ప్రమాదాలు చొచేసుకుంటున్నాయని, ప్రధానంగా కోర్ట్ నుంచి హేమచంద్రాపురం క్రాస్ రోడ్డు వరకు పెద్ద సంఖ్యలో గుంతలు ఏర్పడి రాకపోకలకు అంతరాయం కలుగుతోందని తెలిపారు. తన ప్రతిపాదనపై సిఎండి సానుకూలంగా స్పందించారని, త్వరలో నిధులు మంజూరి చేసి రోడ్డు పునర్నిర్మాణపనులు చేపట్టేందుకు హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు.

### దమ్మపేట సెంటర్-కుంటినాగులగూడెం రోడ్డు పనులు చేపట్టండి -కూనంనేని.

అధ్వాహ్నంగా మారిన పాల్వంచ దమ్మపేట సెంటర్ నుంచి కుంటినాగులగూడెం ప్రధాన రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. రోడ్డు ధ్వంసమై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని రోడ్డు పనులు చేపట్టాలని, పనుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలి

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్. మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు.



ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవని ఏటూరు నాగారంలో యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఏటూరు నాగారంఎస్పీ



శివమ్ ఉపాధ్యాయ.డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టి మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడకుండా యువతను కాపాడుకోవాలని ఏటూరు నాగారం ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ అన్నారు ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్. క్రీడా పోటీలను ప్రారంభించారు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏటూరు నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ హాజరు కావడం జరిగింది.డ్రగ్స్ మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా పని చేయాలనీ అన్నారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాలమేరకు. మాదకద్రవ్యాలు. యాంటీ డ్రగ్స్ అవగాహన సదస్సు, వాలీబాల్ క్రీడా పోటీలను ఏటూర్ నాగారం ఎస్సైతాజుద్దీన్ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం. యువతను కాపాడుకుందాం డ్రగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఏ ఎస్పీ శివమ్ ఉపాధ్యాయ

### సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్లు మాట్లాడుతూ

సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడ కాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కాకుండా ఆయా కుటుంబాలు, దేశం, సమాజం ప్రమాదంలో పడుతుందన్నారు. డ్రగ్స్ అలవాటు, అడిక్షన్గా మారుతుందని డ్రగ్స్ వాడకుండా ఉండడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు. యువత తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడి వ్యవస్థపై పనిచేసే శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం చూపిస్తుంది అన్నారు . పిల్లలపై ఒత్తిడి తేకండి . స్ట్రెస్ తట్టుకోలేక వారు డ్రగ్స్ కు బానిసలు అవుతారన్నారు.

### మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

మాదక ద్రవ్యాలు కలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.మత్తును చిత్తు చేద్దాం. డ్రగ్స్ నునిర్మూలించడంలో విద్యార్థులుసైనికులపనిచేయాలన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో కళాశాల విద్యార్థులు యువత ముందు వరుసలో ఉండాలని, ఈ క్రమంలోనే విద్యార్థులు యువత వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూప్రజలను,విద్యార్థులను చైతన్యం చేయాలినీ వివరించారు. డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలనిసూచించారుడ్రగ్స్ సరఫరాతో పాటు వాడకం అంతర్జాతీయంగా టెర్రరిజాన్ని తయారు చేస్తుందని తెలిపారు డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవనిహెచ్చరించారు. అనంతరం మాదక ద్రవ్యాలను నియంత్రించాలని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ అనుముల శ్రీనివాస్. ఎస్ ఐ తాజుద్దీన్. 2వ ఎస్సై రమేష్ . ఐజేయు. వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివ. ప్రెస్ క్లబ్ కార్యదర్శి అలవాల శ్రీనివాస్.సీనియర్పాత్రికేయులు.నూక ప్రభాకర్. చింతలపల్లి వెంకటేశ్వర్లు. వసంత రమేష్ . పెండ్యాల ప్రభాకర్. ఎగడి వెంకటేశ్వర్లు. సిపిఎం నాయకులుదావూద్ .వ్యాయామ ఉపాధ్యాయులు. ఏట్టి స్వరూప.రాజు.క్రీడాకారులు యువత జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందజేస్తాం

### మాడల్ గ్రామాలుగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ లక్ష్యం. దాతలు సహకారం చేయుటకు ముందుకు రావాలి. జిల్లాను అభివృద్ధి చేస్తా.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క. ములుగు జిల్లాను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏజెన్సీ గ్రామాల్లో అభివృద్ధి చేయడానికి సహకారం తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం వేంకటపూర్ మండలం లోని నంది పహాడ్ కోయ (షెడ్యూల్డ్ తెగలు) లో నిర్మాన్ సంస్థ, ఆడమా మద్దతు ద్వారా, గ్రామ దత్తత, అభివృద్ధి చేయబడిన స్వచ్ఛమైన తాగునీటి కోసం బోర్వెల్, వాటర్ ట్యాంక్, కమ్యూనిటీ టాయిలెట్లు (2o2) కమ్యూనిటీ షెడ్, స్ట్రీట్ లైట్స్ (10) జంతు



నీటి ట్యాంకులు (2) గృహాల కోసం లైటింగ్ (20) రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఓఎస్ డి మహేష్ బాబా సాహెబ్ గీతే లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమాలునిర్వహించడంలో దాతల సహకారం ఎంతో గొప్పదని, ఏజెన్సీ ప్రాంతాలలో పలు స్వచ్ఛంద సంస్థల వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఎన్నటికీ మర్చిపోలేని, తాను గతంలో కరోనా వచ్చిన సమయంలో చేసిన సహాయం చిన్నదని స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న కార్యక్రమాలు గొప్పవన్ని కొనియాడారు. కొద్దిరోజుల క్రితం తక్కలపాడు గ్రామంలో ఒక బాలిక గ్రామంలో పాఠశాల నిర్మించాలని ఆవేదన వ్యక్తం చేయడంతో తాను జిల్లా అధికారుల ఆదేశించి వెంటనే పాఠశాల నిర్మాణం చేయాలని కోరగా కలెక్టర్, ఎస్పీ స్పందించి పక్షం రోజులలో పాఠశాల నిర్మాణం చేయడంతో దానిని ప్రారంభించడం జరిగిందని, ములుగు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు సహకరించిన విషయాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో దట్టమైన అడవి ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు మరుగుదొడ్ల వాడకం, మంచినీటివాడకం, కార్యక్రమాలపై అవగాహన కల్పించడానికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని, దీనిపై త్వరలోనే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని అన్నారు. గ్రామాలలోని ప్రజలు ఐక్యతతో అభివృద్ధి సాధించుకోవాలని, ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల వారు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని, అన్ని గ్రామాలను మాడల్ గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తాను అనేక రాష్ట్రాల్లో ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించడం జరిగిందని, ఆయా ప్రాంతాల్లోని గిరిజన గిరిజనేతర ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. మాటలతో కాకుండా చేతులతో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వ ఆదేశాలు, మంత్రిగారి సూచనతోముదుకుపోతున్నామని అన్నారు. జిల్లా, నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి సీతక్క గారి సూచించిన సలహాలు తూచా



తప్పకుండా పాటించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్వచ్ఛంద సంస్థల వారు ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎల్లవేళల తమ సహకారం ఉంటుందని, గ్రామాల అభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థల వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఎంపి డి ఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు ఊపిరిపోసిన అంబులెన్స్ ఆపద్బాంధవులు

### పంటపొలంలో మందుతాగి అపస్మారక స్థితికి ,వైద్యంతో మెలుకువ స్థితికి.

ఏటూరునాగారం (నర్సింహసాగర్)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: దేశానికి అన్నంపెట్టే దాత,అన్నదాత ఏ కష్టం వచ్చిందో ఏమో,ఏ కరువు అప్పు ప్రాణ ముప్పు అయిందో ఏమో పని చేసే పంట



పొలంలోనే గడ్డి మందు తాగి అక్కడే కుప్పకూలిపోయాడు. పక్క పొలంలో వరినాట్లు వేస్తున్న కూలీలు గమనించి 108 అంబులెన్స్ కి ఫోన్ చెయ్యగా సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఈఏంటి శివలింగం ప్రసాద్,పైలట్ రాజేశ్వర్ హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని గమనించగా అప్పటికే అపస్మారక స్థితిలో



ఉన్న బేతి సాంబయ్య38 సంవత్సరాలు నర్సింహసాగర్ గ్రామం



పరీక్షించగా బిపి, రక్త నమూనా, నాడీ వ్యవస్థ, ఆక్సిజన్ సరిగా అందకపోవడాన్ని గమనించి డాక్టర్ ఈఆర్సిపి దుర్గా ప్రసాద్ సూచన సలహాలతో వెంటనే ప్రాణ వాయువును అందించి, కావాల్సిన, మందులు వేసి, గ్లూకోసులు ఎక్కించి మేలుకువకి వచ్చేలా చేశారు. ప్రాథమిక చికిత్స అనంతరం అంబులెన్స్ లో ఈఏంటి మానిటర్ పర్యవేక్షణలో హుటాహుటిన మెరుగైన వైద్యం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లి భాదితుని పరిస్థితిని వైద్యులకు వివరించి ఆసుపత్రిలో చేర్పించారు.ఆపదలో వెంటనే స్పందించి ఆపద్బాంధవులుగా నిలిచి ప్రాణాలని కాపాడిన అంబులెన్స్ సిబ్బందికి సాంబయ్య కుటుంబ సభ్యులు,భార్య, కూతురు తమ్ముడు చంటి కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.

# మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు

## రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ పై నిఘా




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అంతే కాకుండా మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ పై నిఘా పెట్టడం జరిగింది. ప్రజలకు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కలిపించాలి అన్ని అధికారులకు సూచించరు. తాగి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడివేసినవారు అవుతారని ఎస్పీ అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అన్ని తల్లిదండ్రులు తమ పిల్లలపైన నిఘా ఉంచాలని అన్నారు. ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని మహబూబాబాద్ జిల్లలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు.



## నామల పాడు ఏకలవ్య రెసిడెన్షియల్ పాటశాలలో

# కనీస వసతులు లేక విద్యార్థుల అవస్థలు



బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, ఏజెన్సీలోని స్థానికులకు నాణ్యమైన విద్య అందించేందుకు పాలకులు వాటిలో మౌలిక వసతులు సమకూర్చక పోవడంతో ఏకలవ్య పాఠశాలలో విధ్య అందని ద్రాక్ష లా మారింది.వివారాలలోనికి వెలితే మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని నామాలపాడు గ్రామంలో ఏకలవ్య రెసిడెన్షియల్ పాటశాల కు 2016 సం ,,లో సుమారుగా 10 కోట్లతో నిర్మాణం చేసి ,2022 సం ,,లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చివల్ లో ప్రారంభోత్సవం గావించారు. నిర్మాణం చేసిన గుత్తేదారులు అక్కడ మౌలిక వసతులు నీరు లేక పోవడంతో ప్రారంభ సమయం నుండి అందులో ఉన్న విద్యార్థులు , టీచింగ్ ఉపాధ్యాయులు నీరు లేక ట్యాంకర్ లతో నీటిని సప్లై చేస్థున్నా అవి ఏమాత్రం 500 మంది విద్యార్థులకు సరిపోక,నీటి కోసం ఏకరువు పెడుతున్నారు. మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు చేసిన సాంకేతిక కారణాలతో వాటర్ రావడం లేదని విద్యార్థులు తెలిపారు. హాస్టల్ విద్యార్థులు నీరు లేక రెండు నుండి మూడు రోజులకు ఒక సారి స్నానాలు చేస్థున్నట్లు,ఆరోపిస్థున్నారు. ,నెల రోజుల నుండి నీటి కొరత తీవ్రంగా ఉండటంతో విద్యార్థులు ,టీచింగ్ ఉపాధ్యాయుల వారం రోజులకు ఒక సారి ఇంటికి వెళ్లి వారి నిత్య ధరించే బట్టలను వాష్ చేసుకొని పాఠశాల కు వస్థున్నట్లు ,విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. రెసిడెన్షియల్ లో చేసే భోజనం ,కూరలు సరిగా ఉండటం లేదని ,అన్నం లో పురుగులు ,ఉడికి ఉడకని వంటకాలు విద్యార్థులకు అందిస్థున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు.ఇంత జరుగుతున్నా ఈ విషయం గోప్యంగా ఉంచడంపై ఏకలవ్య పాఠశాల ప్రిన్సపాల్ పై పేరేంట్స్ మండి పడుతున్నారు.దీనిపై ప్రిన్సిపాల్ వివరణ కోసం ఫోన్ చేయగా వారు స్పందించలేదు







# మనసున్న మారాజు

## ఇటీవల కురిసిన వర్షాలకు ఇల్లు కూలిపోయిన కుటుంబానికి

## అండగా నిలిచిన రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట (గౌతమ్ న్యూస్): ఇంటి పైకప్పు నిర్మాణానికి అవసరమైన రేకులను అందించిన రాణా ప్రతాప్ రెడ్డి వారి యొక్క మిత్ర బృందం (జనత ట్రస్ట్ తరుపున) మరియు ఆ గ్రామ ఎస్-ఎస్సి 2013-2014 బ్యాచ్ . ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన మిత్రుడు బత్తిని శివ గారి ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయినది,ఆ ఇంటినీ మళ్ళీ నిర్మించుటకు వారి దగ్గర ఆర్థిక స్థోమతలేక దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం ఆ గ్రామ యువకులు వరంగల్ జిల్లా బిజెపి నాయకులు డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి కి తెలియజేయగా వెంటనే స్పందించి వారు మరియు వారి మిత్ర బృందం( జనతా ట్రస్ట్ 14,000 రూపాయాలు) మరియు ఆ గ్రామ ఎస్ఎస్సి 2013- 2014 బ్యాచ్ (12, 000రూపాయాలు), మొత్తం కలిసి 26,000 రూపాయాలు జమ చేసి ఇల్లు పైకప్పు నిర్మాణానికి అవసరమైన రేకులను అందజేశారు.... ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల బీజేపీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ ప్రధాన కార్యదర్శి జల్లి మధు ఖానాపురం మండల బిజెవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్ ఆ గ్రామ బిజెవైఎం 2013-2014 బ్యాచ్,నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్ దేశగాని సతీష్ నర్సంపేట మండల బిజెవైఎం అధ్యక్షులు ఆముదాల రమేష్ కళ్యాణి , అబ్బరబోయిన రాజు పొదిల్ల గౌతమ్ వినోద్ అన్వేష్ భవాని శంకర్ ,మరియు తదితరులు పాల్గొన్నారు...



## ఎన్ యుజె (ఐ) సమావేశానికి హాజరైన

# తెలంగాణ రాష్ట్ర టిఎస్ జెయు నేతలు




మానుకోట /బీహార్(గౌతమ్ న్యూస్): బీహార్ రాష్ట్రంలోని ససారమ్ జిల్లా కేంద్రంలోని గోపాల్ నారాయణ విద్యాలయ ప్రాంగణంలో శని, ఆదివారాలలో జరుగుతున్న నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్ యుజెఐ) జాతీయ కార్యవర్గ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పది మంది తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు)నాయకులు హాజరయ్యారు. శనివారం మొదటి రోజు సమావేశానికి బీహార్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సంతోష్ కుమార్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన గావించి సమావేశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సంతోష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బీహార్ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావిస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎన్ యుజెఐ జాతీయ అధ్యక్షులు అశోక్ మాలిక్, సెక్రటరీ జనరల్ సురేష్ శర్మ, జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం, టిఎస్ జెయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, జాతీయ నాయకులు ఎడ్ల సంతోష్, జల్ది రమేష్, పావుశెట్టి శ్రీనివాస్, చిర్రగోని ఉదయ ధీర్, దొంత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఈ వర్షాకాల సీజన్లో ప్రజలు ఎలా ఉండాలి అని వివరించిన

## ప్రభుత్వ వైద్యులు ఎం.డి జనరల్ మెడిసిన్ బి.శంకర్ నాయక్




మానుకోట పార్లమెంట్/నర్సంపేట(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా గూడూరు మండలం దమరావంచ గురుకులం 2005 లో పదవ తరగతి పూర్తి చేసి, ఉన్నత విద్యను అభ్యసించి, మెడికల్ లో మాస్టర్ అఫ్ డిగ్రీ(ఎం.డీ) పూర్తిచేసి తన సొంత నియోజకవర్గమైన నర్సంపేట మండల కేంద్రంలో ప్రాక్టీస్ మొదలుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ ఈరోజు ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి ఉన్నతమైన సేవలు అందిస్తున్న డాక్టర్ శంకర్ నాయక్ తో ముఖాముఖి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వర్షాకాలం సీజన్ వ్యాధుల నివారణ చర్యలను స్వచ్ఛందంగా అందిస్తూ ప్రజలకు తెలిపాలని ఉద్దేశంతో నర్సంపేట ఏరియా ఆసుపత్రి వైద్యులు బి.శంకర్ నాయక్ (ఎండి జనరల్ మెడిసిన్) ప్రజలకు పలు సూచనలను తెలియజేయాడానికి ముందుకు వచ్చారు.

### ప్రశ్న:- వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత ఎలా ఉండాలి

డాక్టర్: వర్షాకాలంలో ప్రభవిల్లే విషజ్వరాలు అధిక మవుతున్న వేళ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాడిపడేసిన టైర్లలో, కొబ్బరి బోండాలలో, ప్లాస్టిక్ ఇలా నిరుపయోగంగా ఉండబడిన వస్తువులలో నీరు నిలువ లేకుండా చూడాలి. అవి అలానే ఉన్నట్లయితే వాటిల్లో దోమలు లార్వాలను ఉత్పత్తి చేసి వాటి ఆహార వేటలో మనుషుల రక్తాలని పీల్చే క్రమం వ్యాధులు సంక్రమణకు తెలియకుండానే చేస్తాయి తద్వారా రోగాలు అధిక మవుతాయి. ఇంటిచుట్టూ చెత్త చెదారం ఉండడటం వలన పాములు, తెల్లు వంటి విషపూరిత జీవాలు కూడా చేరుకోవచ్చు అవి కరిస్తే ప్రాణాంతకం కూడా.

### ప్రశ్న:- వ్యక్తిగత శుభ్రత ఎలా ఉండాలి

డాక్టర్:- వర్షాకాలంలో ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరం. భోజనం చేసే ముందు చేతులను ఒకటికి రెండుసార్లు శుభ్రంగా హ్యాండ్ వాష్ లేదా సబ్బుతో కడుకోవాలి ముఖ్యంగా చిన్నపిల్లలు ఎక్కువగా మట్టిలో ఆడుకుంటున్నటువంటి వేళ వాళ్ళ చేతుల్లో ఎన్నో హానికర బ్యాక్టీరియాలు ఆహారం తీసుకుని సందర్భంలో కడుపులోకి ప్రవేశించడం జరుగుతుంది తద్వారా అనారోగ్య పరిస్థితులకు గురికావాల్సి వస్తుంది. దోమలనుండి రక్షణ కొరకు దోమతెరలు, రాత్రివేళల్లో బయటకి వెళ్తే టూర్చిలైట్, పాదరక్షలు వాడుకోవడం చాల ఉత్తమం.

### ప్రశ్న:- ఆహారం, నీరు పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్: ఈ వర్షాకాలంలో ఈగలు, దోమలు బయట చెత్త చెదారం మీద వాలి ఇంట్లో ఆహారం మరియు ఆహార పదార్థాల మీద వాలడం వలన వ్యాధులు వ్యాప్తి చెందుతాయి. కాబట్టి వీలైనంతవరకు ఆహారం, ఆహార పదార్థాల పైన మూతలు కప్పి ఉంచుకోవడం ఉత్తమం. అదేవిధంగా కూరగాయలను ఒకటికి రెండు సార్లు కడుక్కొని వాడుకోవడం చాలా మంచిది. ఉడికించిన వేడి వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి చల్లారిన పదార్థాలు, ఉదయం వండిన ఆహారం సాయంత్రం తీసుకోవడం సాయంత్రం వండిన ఆహారం ఉదయం తీసుకోవడం వంటివి చేయకూడదు. ఇంకొక విషయం ఏమిటంటే బయట ఈగలు, దోమలు వాలిన చిరు ఆహార పదార్థాలు ఈ వర్షాకాలం మొత్తం తీసుకోక పోవడం మంచిది. వాటిద్వారా డయేరియా వంటి సమస్యలు రావచ్చు. ఈ వర్షాకాలంలో అత్యంత కలుషితం అయ్యేది నీరు వీలైనంత వరకు నీటిని కాచి చల్లార్చి తాగే ప్రయత్నం చెయ్యడం మంచిది.

### ప్రశ్న:- జ్వరాలు సోకితే ఏం చేయాలి?

డాక్టర్:- ఇది అత్యంత కీలకమైన అంశం గ్రామాల్లో చాలామంది జ్వరాలు సోకగానే గ్రామీణ వైద్యుల మీద ఆధారపడతారు. ఒకటి లేదా రెండురోజుల్లో అక్కడి వైద్యంతో జ్వరాలు తగ్గిపోతే మంచిదే. కానీ మూడు రోజులైన తగ్గకుంటే వెంటనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, లేదా ప్రయివేటు ఆసుపత్రిలో అయినా తగిన వైద్యపరీక్షలు చేయించుకోని, వ్యాధి నిర్ధారణ చేసుకొని సరైన వైద్యం తీసుకోవాలి. లేదంటే అది ప్రాణాలకే ప్రమాదం. ఈ అవగాహన లోపం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోవడం నన్ను ఎంతగానో కలిసి వేసింది.

### ప్రశ్న :- ఈ వర్షాకాలంలో గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ వారి యొక్క బాధ్యతలు ఏమిటి

డాక్టర్:- గ్రామపంచాయతీ, మున్సిపల్ వ్యవస్థల్లో కి మంచినీటిని సరఫరా చేసేటటువంటి బావులలో బ్లీచింగ్ పౌడర్ని కలపాలలి. నగరాలలో, గ్రామలలో నివసించేటువంటి ప్రజల ఇంటిముందు ఉండబడినటువంటి కాలువలో నీరు నిలువ లేకుండా, శుభ్రం చేయాలి. వాడవాడల్లో దోమల మందు కొట్టించాలి, విధి లైట్లు సరిగా ఉండేలా చూడాలి. ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. ప్రధానంగా ఈ ప్రజల ప్రాణాలు తమ భాధ్యత అని అంతర్గతంగా భావించుకోవాలి.

# అమావాస్య సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ప్రత్యేక పూజలు

## అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
## శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో భగలాముఖి అమ్మవారికి అభిషేకం విశేష పూజలు
## భక్తులకు స్వర్గీయ కొడకంచి అంజా గౌడ్ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం





నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివ్వంపేట మండల కేంద్రంలో కొలువై వెలసిన భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి ప్రీతివంతమైన రోజు అమావాస్య కావడంతో దేశ నలుమూలల నుంచి పలు రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున రావడంతో భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. అమావాస్య సందర్భంగా భగలాముఖి శక్తిపీఠం ఆలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో గల యాగశాలలో ప్రత్యేక యజ్ఞం నిర్వహించి భగలాము ఖి అమ్మవారికి అర్చన మహా మంత్ర హవనం మహా పూజ విశేషపూజలు పంచామృతాలతో అభిషేకం ఆ రిద్రార్చన హవనం, పూర్ణాహుతితో పూజలు ముగిం చారు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశామని ఆలయ ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర శర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో నేను బాగుండకున్న పరవాలేదు కానీ ఇంకొకరు బాగుండకుంటే బాగుండని చెడు కోరే మన శత్రువులు ఉన్నారని శివ్వంపేట భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు వారి శత్రువుల నాలుకలు పట్టుకొని శత్రువు యొక్క చెడు మాటలను మనకు నష్టం కలిగించే మాటలను స్తంభింపజేసి భక్తులకు ఎలాంటి ప్రతి బాధలు కలగకుండా వాటిని తొలగింపజేసే శత్రుకారిని స్తంభ దేవత శ్రీ భగలాముఖి అమ్మవారిని భగలాముఖి వ్యవస్థాపకులు ట్రస్ట్ అధ్యక్షులు బగలాముఖి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అన్నారు అమ్మవారిని దర్శించిన భాగ్యం వల్ల కలిగే మోక్ష ఫలితాలను పుణ్యఫలితాలను భక్తులకు వివరించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

# రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

## ఐజేయూ యూనియన్ గార్ల మండల అధ్యక్షులుగా శ్రీనివాస్ ఎన్నిక
## గార్ల మండల ఐజెయూ ప్రధమ మహాసభ
## ఐజేయు జిల్లా అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్



మానుకోట/గార్ల/(గౌతమ్ న్యూస్): తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ) మండల నూతన అధ్యక్షులు నేలం శ్రీనివాస్, కార్యదర్శిగా రూపన్ శంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలోని క్రిష్ణతార ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన యూనియన్ మండల ప్రథమ మహాసభలో జిల్లా అధ్యక్షులు చింతనూరి శ్రీనివాస్ అధ్వర్యంలో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభకు హాజరైన సీహెచ్.శ్రీనివాస్ మొదట అనారోగ్యంతో బాధపడుతున్న రిపోర్టర్ సంపసాల వెంకటేశ్వర్లు ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టి మేం ఉన్నామంటూ భరోసా ఇచ్చారు. మండలంలోని కృష్ణ తారఫంక్షన్ హాల్ లో షోయబుల్లాఖాన్ నగర్ లో రూపన్ శంకర్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టియూడబ్లూజే (ఐజేయూ) మండల ప్రధమ మహా సభకు జిల్లా అధ్యక్షుడు చింతనూరి శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చిత్తనూరు శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు నూతన ప్రభుత్వం ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు చింతనూరి శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలలో పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం ఐజేయూ అని స్పష్టం చేశారు. సమాజంలో ఉన్న ప్రతి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టు లు వారి సమస్యలు పరిష్కారానికి మాత్రం అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. గత ప్రభుత్వ హయంలో వంచనకు గురైన జర్నలిస్టు లకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పది లక్షల భీమా సౌకర్యం, ప్రయివేట్ పాఠశాలలో ఉచిత విద్య అందించాలని రాష్ట్ర సియం రేవంత్ రెడ్డి, మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి లను కోరినట్లు తెలిపారు. జర్నలిస్టు ల సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందని పునరుద్ఘటించారు. ముందుగా పత్రిక రంగానికి విశేషం గా కృషి చేసి ప్రాణాలు ఆర్పించిన షోయాబుల్లా ఖాన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం మహసభకు హజరైన అతిథులకు శాలువలు కప్పి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. గౌరవ సలహా దారులు కందునూరి ఈశ్వర్ లింగం, వజ్రం నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు తాళ్లూరి కొండల్ రావు, ఉపాధ్యక్షులు దువ్వ సతీష్, యం.వెంకటరమణ, కె.కృష్ణ కుమార్, సహయ కార్యదర్శులు జాన్ ఖాన్, యం.శాంతి కుమార్, కోశాధికారి యం.శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు వి. వెంకటేశ్వర్లు, వై.రాజశేఖర్, బి.రవిశంకర్, పి సురేందర్, జి.నరసింహారావు, టి.తరుణ్, కిషన్, వినయ్ తదితరులను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఐజెయూ మొదటి మహాసభ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్న కార్యక్రమంలో అతిధులుగా ఐజేయూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్, ఐజెయూ జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గంధసిరి రవి, జిల్లా కోశాధికారి వెంకటరమణ, ప్రత్యేక ఆహ్వానితులు ఆవుల యుగేందర్ యాదవ్, అక్రమ్, గార్ల ఎస్ఐ జీనత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, సిపిఎం నాయకులు శ్రీనివాస్, మాజీసర్పంచ్ లక్ష్మణ్ నాయక్, టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు బుడాన్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రశాంత్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లాకోశాధికారి గండి సీతారాం, జిల్లా కార్యవర్గసభ్యులు రాము ఐజెయూ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో ఏ ఐ ఎం ఐ ఎం ఆఫీస్ లో 8వార్డ్ లో సభ్యులు 30మంది చేరారు సురేష్. ఆధ్వర్యంలో ఏ ఐ ఏం ఐ ఏం పార్టీ లో చేరిక




కోరుట్ల ( గౌతమ్ న్యూస్ ) పట్టణంలో ఏ ఐ ఎం ఐ ఎం ఆఫీస్ లో 8వార్డ్ లో సభ్యులు 30మంది చేరారు సురేష్. ఆధ్వర్యంలో ఏ ఐ ఏం ఐ ఏం పార్టీ లో చేరారు ప్రెసిడెంట్ ఏం ఏ రఫీయొద్దీన్ 30మంది సభ్యులకు కండువా కప్పి ఆహ్వానిచారు..ఈ కార్యక్రమం లో. సెక్రటరీ రౌఫ్ ఉర్ రెహమాన్. జైన్ సెక్రటరీ అబ్దుల్ రహీం. వాజీద్. ముజహిద్. హాఫీజ్.. ముస్తక్.. 8వార్డ్ ఇంచార్జ్ ఉస్మాన్..మీర్జా.. ఇంరోజ్.. యువకులు. పార్టీ నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 327వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్(గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం , హనుమకొండ జిల్లాకు చెందిన వంగర రాజు - ప్రియాంక దంపతుల కుమారుడు " వంగర వర్షిత్ " పుట్టినరోజు సందర్భంగా వంగర రాజు - ప్రియాంక దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 327వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగర రాజు - ప్రియాంక , వంగర వర్షిత్ , వంగర అక్షర , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా వెంటనే రైతుల ఎకౌంట్ లో జమ చేయాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి




సూర్యాపేట(గౌతమ్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం వెంటనేరైతు భరోసాను విడుదల చేసి రైతుల అకౌంట్ లో నగదు జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన తెలంగాణ రైతు సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులందరికీఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో వ్యవసాయానికి 1,50,000 కోట్లు మాత్రమే కేటాయించడం వల్ల దేశ రైతాంగానికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. బడ్జెట్ ను సవరించి వ్యవసాయ రంగానికి 25 శాతాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కనీస మద్దతు ధరలకు చట్టం చేయాలని, దేశ రైతాంగానికి ఉన్న అన్ని అప్పులను మాఫీ చేయాలనిడిమాండ్ చేశారు.రైతులకు 55 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు.దేశ రాజధానిలో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగ పోరాడుతున్నప్పటికీ గతంలో బిజెపి ప్రభుత్వం ఇచ్చిన రాతపూర్వక హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతాంగానికి వరి పంటకు బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పిందని వానాకాలం నుండే బోనస్ అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎరువులు, పురుగుల మందులు, వ్యవసాయానికి డీజిల్ సబ్సిడీ ధరకే అందించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాడుతామని అన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, కందాల శంకర్ రెడ్డి, జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, షేక్ సైదా, పందిరి సత్యనారాయణ రెడ్డి, దండ శ్రీనివాస్ రెడ్డి, నారాయణ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మధ్యప్రదేశ్ బోపాల్ లొ ఘనంగా ప్రారంభమైన

# జాతీయ గౌడ సమ్మేళనం



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): మధ్యప్రదేశ్ రాజధాని బోపాల్ ఎల్ ఎన్ సీటీ యూనివార్సిటీ లోని సెమినార్ హాల్ లొ ఆగష్టు 3,4 న జరగాల్సిన జాతీయ గౌడ సమ్మేళనం అదివారం ఘనంగా ప్రారంభించడం జరిగింది. మొదటి రోజు గౌడ ఆరాధ్యదైవం ఐన సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్, రాజ రాజేశ్వర సహస్ర బహు కు పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలలో గౌడ, శెట్టి, బలిజ, ఈడిగ, శ్రీసాయన, నాడార్, గుప్తా కల్వారి, ఏజ్వా కలాల్, కలర్, జైస్వాల్, ఆహులువాల్య, వివిధ పేర్లతో పిలవబడే గౌడ సామాజిక వర్గం కు చెందిన 22 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలొ మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధిరాములు గౌడ్,జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్ జాతీయ కోశాధికారి బాలేశంగౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి, హైకోర్టు న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ రాష్ట్ర నాయకులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగోని రవీందర్ గౌడ్, మంద రామరావు గౌడ్ లు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కు ఎన్నికలు




ఇవాళ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ మీటింగ్ కు కర్నూల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల్లో ఏసీఏలో ఎన్నికలు జరుగుతాయన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎన్నికల ఆఫీసర్‌గా నిమ్మగడ్డ రమేష్ కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. త్వరలో ఏసీఏ పాలకవర్గం ఎన్నికకు ఏర్పాట్లు జరగబోతున్నాయని అన్నారు. కాగా, ఏసీపీ ప్రత్యేక సర్వ సభ్య సమావేశంలో పాత బోర్డ్ సభ్యుల ఒక్కసారిగా చేసిన రాజీనామాలు ఆమోదించామని విజయవాడ టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. వారు ఏసీఏకి చేసిన సేవలకు కృతజ్ఞతగా సన్మానించాం.. ఈ నెల రోజులు ఏసీఏ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని ఎంపీ ప్రకటించారు. ఈ కమిటీలో ఆర్వీ ఎస్కే రంగరావు, మ్యాన్ చో ఫేరార్, జాగర్ల మూడి మురళీ మోహన్ రావు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ మీటింగ్‌లో క్రికెట్ స్టేడియాల పరిస్థితిపై ప్రధానంగా చర్చించినట్లు చెప్పుకొచ్చారు. క్రికెట్ క్రీడాకారుల సదుపాయలపై కూడా సర్వసభ్య సమావేశంలో మాట్లాడినట్లు ఎంపీ కేశినేని చిన్ని వెల్లడించారు.

## బంగ్లాదేశ్ ఘర్షణల్లో 93కి చేరిన మృతుల సంఖ్య..



బంగ్లాదేశ్ భగ్గుమంటోంది. మరోసారి నిరసనలతో ఆ దేశం అట్టుడుకుతోంది. ఆదివారం రాజధాని ఢాకాలో నిరసనకారులు చేపట్టిన కార్యక్రమాలు హింసకు కారణమయ్యాయి. నిరసనకారులు పోలీసులు, అధికార అవామీ లీగ్ పార్టీ కార్యకర్తలకు మధ్య తీవ్ర ఘర్షణ చెలరేగింది. ఈ ఘర్షణల్లో 93 మందికి పైగా మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయాలని నిరసనకారులు ఆందోళనల్ని ప్రారంభించారు.నిరసనకారుల్ని చెదరగొట్టడానికి పోలీసులు టియర్ గ్యాస్, స్టన్ గ్రెనేడ్లు ప్రయోగించారు. ఇదిలా ఉంటే ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి నిరవధిక దేశవ్యాప్తం కర్ఫ్యూని ప్రకటించింది. గత నెలలో ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ, హసీనా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై అక్కడి విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఆందోళనలు నిర్వహించారు. ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో 200 మందికి పైగా మరణించారు. అయితే, పోలీసుల అణిచివేతకు నిరసనగా ఆందోళనకారులు తాజా నిరసనలకు పిలుపునిచ్చారు. వరసగా 15 ఏళ్లకు పైగా పాలిస్తూ, జనవరి నెలలో నాలుగోసారి అధికారంలోకి వచ్చిన హసీనా ప్రభుత్వానికి ఈ నిరసనలు పెద్ద సవాలుగా మారాయి. ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిలస్ట్ పార్టీకి చెందిన విద్యార్థులు, కొన్ని సమూహాలు ప్రజలు ప్రభుత్వానికి సహకరించొద్దని, పన్నులు చెల్లించొద్దని పిలుపునిచ్చారు. ఈ అల్లర్లకు జమాతే ఇస్లామీ పార్టీ వారి విద్యార్థి విభాగం హింసను ప్రేరేపించారని పీఎం హసీనా నిందించారు. దేశాన్ని అస్థిర పరిచేవారు విద్యార్థులు కాదని, ఉగ్రవాదులని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో కిడ్నాప్ అయిన పాప సురక్షితం..

## పోలీసుల అదుపులో కిడ్నాపర్..

హైదరాబాద్(గౌతమ్ న్యూస్): అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం కిడ్నాప్‌కు గురైన బాలిక ప్రగతి (6) ఆచూకీ లభ్యమైంది. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం ఇనుమూల్ స్వ గ్రామంలో కిడ్నాపర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్, అబిడ్స్ కట్టెల మండిలో కిడ్నాప్‌కు గురైన బాలిక.. కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యక్షమైంది. బాలికను అబిడ్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువస్తున్నారు. కాగా అబిడ్స్ పీఎస్ పరిధిలో మైనర్ బాలిక కిడ్నాప్ కలకలం రేపింది. గాంధీ భవన్, కట్టెలమండికి చెందిన ఆరేళ్ల బాలికను కిడ్నాప్ చేశారు. అగంతకుడు చాక్లేట్ ఇస్తామని చెప్పి పాపను కిడ్నాప్ చేశాడు. సీసీ టీవీ కెమెరాలో కిడ్నాప్ దృశ్యాలు రికార్డు అయ్యాయి. కిడ్నాప్‌తో చిన్నారి కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళనకు గురయి.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కిడ్నాప్ కేసు నమోదు చేసి.. ఐదు బృందాలుగా బాలిక కోసం గాలించారు. ఆదివారం ఉదయం కిడ్నాప్‌ను పోలీసులు చేధించారు.

## వివరాల్లోకి వెళితే..

బేగంబజార్ ఛత్రి ప్రాంతానికి చెందిన ప్రియాంక అనే మహిళ తన సోదరుడు కుమార్తె ప్రగతి( 6) తో కలిసి శనివారం సాయంత్రం తన తల్లి ఉంటున్న కట్టెల మండికి వచ్చింది. బాలిక ప్రగతితో ఆమె సోదరి కుమారుడు హృతిక్‌తో కలిసి ఇంటి సమీపంలో ముత్యాలమ్మ ఆలయం వద్ద అడుకోడానికి వెళ్లారు. కొద్దిసేపటి తర్వాత హృతిక్ ఒక్కడే ఇంటికి వచ్చాడు. బాలిక ప్రగతి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినా బాలిక కనిపించలేదు. దీంతో ఆందోళన చెందిన వారు అబిడ్స్ పోలీసులకు పిర్యాదు చేశారు. కిడ్నాప్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు.. బాలిక ఆడుకున్న ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఆగంతకుడు బాలికను ఆటోలో ఎక్కించుకొని వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. దీంతో అబిడ్స్ పోలీసులు ఐదు బృందాలుగా విడిపోయి.. సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేశారు.

# భారీగా గంజాయి పట్టివేత

### శంషాబాద్ పెద్ద గోల్కొండ పరిధిలో 800 కేజీల గంజాయి పట్టివేత

### సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు వెల్లడి

హైదరాబాద్(గౌతమ్ న్యూస్): హైదరాబాద్ లో భారీ స్థాయిలో గంజాయి పట్టుబడింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టీమ్) పోలీసులు ఈ గంజాయిని గుర్తించారు.దాదాపు 800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఎస్వోటీ,శంషాబాద్ పోలీసులు కలిసి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు.పట్టుబడిన గంజాయి విలువ






రూ.2.94 కోట్ల విలువ ఉంటుందని పోలీసులు చెప్పారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఓ వాహనం ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా వెళ్తున్నట్లుగా విచారణలో పోలీసులు గుర్తించారు.ఈ స్థాయిలో గంజాయి తరలిస్తూ పట్టుబడటం ఇదే తొలిసారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.డీసీఎం డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి,హొల్లప్ప,సప్లయర్ సునీల్ భోస్లా,జాగ సునాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ దందాకు మూలకారకులైన వారి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు.అరకుకు చెందిన వ్యక్తి గంజాయి సరఫరాదారుగా ఉన్నాడని, అతని పేరు రాము అని తెలిపారు.అతను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఇతను చాలా పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తుంటాడని పోలీసులు తెలిపారు.కమీషన్ ఎజెంట్ కం ట్రాన్స్పోర్టర్ గా ఒడిశాకి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాము అనే వ్యక్తి గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ కూడా పరారీలో ఉన్నాడు.

### గంజాయి సరఫరాకు 2 లక్షలు

"ఇలా గంజాయి ట్రాన్స్పోర్ట్ చేసినందుకు ప్రతిసారి రూ.2 లక్షలు రూపాయలు తీసుకుంటారు. నిందితులు అంతా కలిసి ఎంతకాలంగా గంజాయి సప్లై చేస్తున్నారో విచారిస్తున్నాం. ప్రధాన నిందితుడు రాముతో పాటు సురేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీస్ నిఘా తప్పించుకోవడానికి కంటైనర్ ముందు నిందితులు కార్ లో ఎస్కార్ట్ గా వచ్చారు. కంటైనర్ కు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండి ఎక్కడైనా పోలీసుల తనిఖీలు ఉంటే అప్రమత్తం చేస్తారు. పోలీసుల నిఘానుండే తప్పించుకోవడానికి టోల్గేట్ వద్దకు కంటైనర్ రాంగానే వాహనం నంబర్ ప్లేట్ మారుస్తారు. నిందితులపై అనుమానంతో 15 నుండి 25 రోజులు వరకు ఈ కేసు పై వర్కౌట్ చేసాం. నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి పటాన్చెరువు వద్ద మరొక వెహికల్ లో గంజాయిని మారుస్తారు. మార్చిన ఆ వెహికల్ లో గంజాయిని మహారాష్ట్రకు తీసుకువెళ్తారు.విట్టల్ రెడ్డి పరవాడ సెజ్ లో సాల్వెంట్ డ్రమ్ములను కంటైనర్ లోడ్ చేసుకున్నాడు. కంటైనర్ ముందు భాగంలో సాల్వెంట్ డ్రమ్స్ పెట్టి వెనకాల భాగంలో గంజాయి ఉంచారు. కెమికల్స్ డ్రమ్ములను కూడా జిఎస్టి వేబిలు లేకుండా తరలిస్తున్నారు.ఆ కెమికల్ సాల్వెంట్స్ ఏంటి అన్న అంశంపై కూడా విచారణ చేస్తాం. మొత్తం ఏడుగురు నిందితులు గంజాయి సప్లై లో భాగంగా ఉన్నారు..ఇందులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసాం. మిగతా ముగ్గురు నిందితులను పరారీలో ఉన్నారు..వారిని వీలైనంత త్వరగా పట్టుకుంటాం" అని పోలీసులు అన్నారు.

# గౌడ కులస్తులు రాజ్యాధికారం కోసం బీసీ వర్గాలతో కలిసి ఉద్యమించాలి

### మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్



మధ్యప్రదేశ్ (గౌతమ్ న్యూస్): మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ లోని ఎల్ ఎన్ సీటీ యూనివార్సిటీ ప్రాంగణంలో ఆగష్టు 3,4, న తలపెట్టిన గౌడ జాతీయ సమ్మేళనం ముగింపు సందర్భంగా మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ డాక్టర్ మోహన్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముఖ్యమంత్రి ని గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మానం చేయడం జరిగిది. ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో గౌడ, శెట్టి భలిజ, ఈడిగ, శ్రీశయన, కల్వారి, నాడర్, జైస్వాల్, కళాల్, కళార్, ఏజ్వ , గుప్తా, అహుల్ వాళ్య , వివిధ పేర్లతో పిలవబడే గౌడ సామజిక వర్గం ఈరోజు మా రాష్ట్రం మధ్యప్రదేశ్ భోపాల్ లో ఐక్యం కావడం శుభపరిణామం గర్వకారణం అన్నారు. గౌడ సామాజిక వర్గం అన్ని రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా 14 శాతం వున్నారు గౌడ సామజిక వర్గం ఆర్థికంగా, సామజికంగా, ఎదిగి రాజ్యాధికారం కోసం బీసీ కులాలను కలుపుకొని పోరాడాలని రాజ్యాధికారం తోనే అన్ని సమస్యలు పరిస్కారం అవడం జరుగుతుంది అన్నారు. బీసీ కులాలలో గౌడ కులస్తులు యాదవ్ లు కలిస్తే రాజ్యాధికారం రావడం కాయం అన్నారు. ఈ కార్యక్రమంలొ జైనారాయణ్ చౌకశే , ఎంఎన్ రాయి, భోపాల్ నగర మేయర్ శ్రీమతి మాలతి , మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధి రాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొండాపురం బాలరాజ్ గౌడ్, జాతీయ కోశాధికారి ఎవి బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి బాలసాని సురేష్ గౌడ్, జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్,రాష్ట్ర నాయకులు పచ్చిమడ్ల స్వామి గౌడ్, కొండగొని రవీందర్ గౌడ్, మంద రామారావు గౌడ్ లతో పాటు 22 రాష్ట్రాల గౌడ ప్రతినిధులు, మహిళ లు, మేధావులు, పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని గౌడ సామజిక వర్గాలను కలుపుకొని ఒక్క వేదికను ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు.

# భూమికి దూరంగా జరుగుతున్న చంద్రుడు..

# భవిష్యత్తులో రోజుకు 25 గంటలు.. ఎందుకంటే

మన గ్రహానికి దగ్గరగా కనిపించే గ్రహాల్లో చంద్రుడు ఒకటి.. చంద్రుడికి భూమికి మధ్య అభినావ సంబంధం ఉంది. చందమామ రావే.. జాబిల్లి రావే అంటూ చిన్నప్పుడే ఎన్ని పాటలు పాడుకున్నాం.. అయితే, ఇప్పుడు ఆ చంద్రుడు భూమికి దూరంగా జరుగుతున్నాడు. దీని ప్రకారం.. ప్రస్తుత 24 గంటలు కాస్తా రాబోయే రోజుల్లో 25 గంటలుగా లెక్కించాల్సి వస్తుంది. చంద్రుడు మన గ్రహం నుంచి దూరంగా వెళ్లిపోతున్నందున భూమిపై ఒక రోజు నిడివి 25 గంటల వరకు పెరుగుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.




### ఇక 24 గంటలు కాదు.. 25 గంటలు :

పరిశోధన ప్రకారం.. చంద్రుడు భూమి నుంచి సంవత్సరానికి సుమారు 3.8 సెంటీమీటర్ల చొప్పున వెనక్కి తగ్గుతున్నాడు. ఇది కాలక్రమేణా 200 మిలియన్ సంవత్సరాలలో రోజుకు 25 గంటలు ఏర్పడతాయని సూచిస్తుంది. 1.4 బిలియన్ సంవత్సరాల క్రితం చంద్రుడు దగ్గరగా ఉన్నప్పుడు భూమిపై ఒక రోజు నిడివి కేవలం 18 గంటల కన్నా ఎక్కువగా ఉందని అధ్యయనం వెల్లడించింది. భూమి, చంద్రుని మధ్య దూరం పెరగడంతో మన గ్రహం మీద



రోజు సమయం కూడా పెరగనుంది. ఈ అధ్యయన బృందం 90 మిలియన్ ఏళ్ల పురాతనమైన రాతి నిర్మాణంపై దృష్టిసారించింది. భూమి, చంద్రుని మధ్య జరిగే మార్పులను ఇది అంచనా వేస్తుంది. దీని ప్రకారం.. చంద్రుడు, భూమి నుంచి సంవత్సరానికి 3.8 సెంటీమీటర్లు దూరంగా కదులుతున్నాడు. భవిష్యత్‌లో ఈ కాలమానం రోజుకు 25 గంటలుగా మారతాయని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. విస్కాన్సిన్-మాడిసన్ యూనివర్శిటీలోని జియోసైన్స్ ప్రొఫెసర్ స్టీఫెన్ మేయర్స్ ప్రకారం.. "చంద్రుడు దూరంగా కదులుతున్నప్పుడు.. భూమి ఒక స్పిన్నింగ్ ఫిగర్ స్కేటర్ లాగా ఉంటుంది" అని పేర్కొన్నారు. చంద్రుడు, భూమి మధ్య సంబంధాన్ని అధ్యయనం చేసే మరో ప్రొఫెసర్ మాట్లాడుతూ.. "భూమిపై ఉన్న టైడల్ డ్రాగ్ దాని భ్రమణాన్ని తగ్గిస్తుంది. చంద్రుడు కోణీయ మొమెంటం మాదిరిగా శక్తిని పొందుతాడు" అని లండన్ యూనివర్శిటీలోని రాయల్ హెూల్లోవేలో జియోఫిజిక్స్ ప్రొఫెసర్ డేవిడ్ వాల్తామ్ బ్లూమ్‌బెర్గ్‌తో అన్నారు. ప్రస్తుతం, చంద్రుడు భూమి నుంచి సగటున 384,400 కి.మీ (238,855 మైళ్ళు) దూరంలో ఉన్నాడు. చంద్రుడు భూమి చుట్టూ తిరగడానికి దాదాపు ఒక నెల పడుతుంది.. అంటే.. మన గ్రహం చుట్టూ ఒకే కక్ష్యను పూర్తి చేయడానికి దాదాపు 27.3 రోజులు పడుతుంది.

## ఫోర్త్ సిటీ వెనుక భూదందా.. వేల ఎకరాలను సేకరించి దోచుకునే కుట్ర



కాంగ్రెస్ ప్రభుత్వం 'ఫోర్త్ సిటీ' పేరుతో చేసిన ప్రకటన వెనుక పెద్ద ఎత్తున భూదందా కొనసాగుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను ముందుగానే సేకరించి.. రియల్ ఎస్టేట్ దందా చేస్తూ వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ధరణి పేరుతో దాదాపు రూ.2 లక్షల కోట్ల స్కాం జరిగిందని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద స్కాం ధరణి అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు కూడా బీఆర్ఎస్ బాటలో నడుస్తూ.. వేల కోట్ల ఆస్తులను దోచుకునేందుకు సిద్ధమైందన్నారు. ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలోని గుర్రంగూడలో బోనాల ఉత్సవాలకు హాజరైన బండి సంజయ్, చేవెళ్ల ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. బోనాల పండుగ వెనుక పెద్ద చరిత్ర ఉంది.. బోనం పండుగకు సైంటిఫిక్ రీజన్ కూడా ఉందని బండి సంజయ్ తెలిపారు. కానీ ఇంత పెద్ద పండుగకు ప్రభుత్వం నిధులివ్వదని ఆరోపించారు. హిందువుల పండుగలకు పైసలివ్వరు.. సెక్యులరిజం పేరుతో ఒక మతానికే కొమ్ముకాస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లు ఖర్చు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజాన్ కు రూ.33 కోట్లు, హిందువులను చంపిన తబ్లిగీ జమాతే సంస్థకు 2 కోట్ల 40 లక్షలు విడుదల చేసిన కాంగ్రెస్ అదేదో ఘన కార్యంగా చెప్పుకోవడం సిగ్గు చేటు అని దుయ్యబట్టారు. హిందువుల పండుగలంటే అంత చులకనా..?అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ కూడా ఎంఐఎం పార్టీకి కొమ్ము కాస్తోందని అన్నారు. ఇట్లనే వ్యవహరిస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టడం ఖాయమని తెలిపారు. ఎంఐఎం పార్టీని నమ్ముకుంటే కాంగ్రెస్ నేతలు నట్టేట మునగడం ఖాయం.. 15 నిమిషాలపాటు సమయమిస్తే హిందువులను నరికి చంపుతానన్న అక్బరుద్దీన్ ఒవైసీని తీసుకెళ్లి కొడంగల్ లో పోటీ చేయిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రతిపాదించడం సిగ్గు చేటని పేర్కొన్నారు. మహేశ్వరంను ఫోర్త్ సిటీగా మారుస్తామనే సర్కార్ ప్రకటన వెనుక పెద్ద భూదందా నడుస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు వేల ఎకరాలను అగ్గువకు కొని ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ దందా చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మాదిరిగానే భూదందాతో వేల కోట్ల ఆస్తులను పోగేసుకునేందుకు ఫోర్త్ సిటీ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని అన్నారు. దీనివల్ల కాంగ్రెస్ నేతలకు తప్ప ప్రజలకు పెద్దగా ప్రయోజనం లేదన్నారు. పెద్ద ఎత్తున ఆస్తులు సంపాదించేందుకు భూ దందాను తెరపైకి తేవడమే కాకుండా.. మహేశ్వరం కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకుడికే భూములను సేకరించే బాధ్యతను అప్పగించారని బండి సంజయ్ తెలిపారు.

## "అబ్రహం కూటమి" ఏర్పాటు చేసే దిశగా ఇజ్రాయిల్..



హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియే ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో హత్యకు గురయ్యారు. ఈ హత్య తర్వాత ఒక్కసారిగా మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. హనియే హత్యలో ఇజ్రాయిల్ ప్రమేయం ఉందని ఇరాన్‌తో పాటు దాని ప్రాక్సీలు హమాస్, హిజ్బుల్లా ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై ఇజ్రాయిల్ సైలెంట్‌గా ఉంది. అయితే, హనియే హత్యకు తప్పకుండా ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇరాన్ తన మిత్రపక్షాలైన ఇరాక్, సిరియా, లెబనాన్‌లో కలిసి ఇజ్రాయిల్‌పై దాడి చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇజ్రాయిల్‌పై దాడికి ఆదేశించినట్లు సమచారం. ఈ నేపథ్యం దాడి ఎప్పుడైనా జరగొచ్చని ఇజ్రాయిల్ కూడా రంగం సిద్ధం చేసుకుంటోంది. ఈ దాడిని ఎదుర్కొనేందుకు అమెరికా, బ్రిటన్‌తో కలిసి సమన్వయం చేసుకుంటున్నట్లు ఇజ్రాయిల్ రక్షణ అధికారులు చెబుతున్నారు. ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గాల్లంట్ శుక్రవారం ఓ ప్రకటనలో తన అమెరికా, బ్రిటన్ సహచరులు లాయిడ్ ఆస్టిన్, జాన్ హీలీతో మాట్లాడానని చెప్పారు. ఈసారి ఇరాన్ ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని అనుమానిస్తున్నారు. ఇజ్రాయిల్ అమెరికా, యూకేలతో "అబ్రహం కూటమి" ఏర్పాటు చేయాలని భావిస్తోంది. మరోవైపు ఇరాన్ దాడి చేస్తే అమెరికా, ఇజ్రాయిల్‌కి అండగా నిలబడుతుందని ఆ దేశ రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ చెప్పారు. ఇప్పటికే ఇజ్రాయిల్‌కి అండగా యుద్ధనౌకలతో సహా పలు రక్షణ సామాగ్రిని మోహరించింది. "యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్" పిలువడే ఇరాన్ ప్రాక్సీ కూటమిని ఎదుర్కొనేందుకు "అబ్రహం కూటమి" ఏర్పాటును ఇజ్రాయిల్ ఆశిస్తోంది.యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్‌లో ఇరాన్ ప్రాక్సీలైన లెబనాన్‌లో హిజ్బుల్లా, గాజాలోని హమాస్, యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు ఉన్నారు.

## అది తప్పుడు ప్రచారం.. నమ్మొద్దు



తిరుమలకు వచ్చే వృద్ధులు, వికలాంగులకు నేరుగా ప్రత్యేక దర్శనం కల్పిస్తారని జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని శ్రీవారి భక్తులును తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కోరింది. మూడు నెలల ముందే ప్రతి నెలా 23వ తేదీన ఆన్‌లైన్ కోటా (రోజుకి 1000 మంది) విడుదల చేస్తామంది. అలా బుక్ చేసుకుని టికెట్లతో వచ్చిన వారినే అనుమతి ఇస్తామని తెలిపింది. తిరుమలలోని నంబి ఆలయం దగ్గర ఉన్న సీనియన్ సిటిన్/ పీహెచ్‌సీ లైన్ ద్వారా మధ్యాహ్నం 3 గంటలకు దర్శనానికి అనుమతిస్తారని తెలిపింది. భక్తులు సరైన సమాచారం కోసం టీటీడీ అధికార వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది. ఇదిలా ఉంటే.. బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన సుమధుర గ్రూప్ సీఎండీ మధుసూధన్ టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు కోటి రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు విరాళం డీడీని తిరుమలలోని గోకులం అతిథి భవనంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరికి అందజేశారు. అటు తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 11 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.

## 2029లో కూడా ఎన్డీఏదే విజయం.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా



2029 లోక్ సభ ఎన్నికల్లో కూడా ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత పదవీ కాలాన్ని సైతం విజయవంతంగా పూర్తి చేస్తామని తెలిపారు. చండీఘడ్ లోని మణిమజ్రాలో ఓ నీటి సరఫరా చేసే ప్రాజెక్టును అమిత్ షా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పక్షాలు ఏం చెప్పినప్పటికీ బీజేపీ నేతలు ఆందోళన చెందొద్దన్నారు. ఎందుకంటే 2029లో కూడా ఎన్డీఏ నే అధికారంలోకి రాబోతుందని.. మళ్లీ ప్రధాని నరేంద్ర మోడీ అవుతారని తెలిపారు. ఈ విషయం పై తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని వెల్లడించారు. కొంత విజయంతో తాము ఎన్నికల్లో గెలిచామని ప్రతిపక్షాలు భావిస్తున్నారని.. కానీ మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఎన్ని సీట్లు వచ్చాయో.. 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ దానికంటే ఎక్కువ సీట్లు సాధించిందని వారికి తెలియదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువ రోజులు నడవదని చెబుతున్న వారు దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

# వ్యక్తిత్వ వికాస సూత్రం.. స్నేహం



ఒక కార్యక్రమంలో ప్రఖ్యాత గాయకులు స్వర్గీయ బాలసుబ్రహ్మణ్యం స్నేహం గురించి చెబుతూ..'స్నేహం అనేది ఒక వ్యక్తితో ప్రారంభించే ముందు ఆలోచించాలి. ఒకసారి ఆరంభించాక వెనుకకు వెళ్ల కూడదు. ఎదుటి వ్యక్తిలోని మంచితో పాటు చెడుని స్వీకరించాలి. అతడితో మన ప్రయాణం సజావుగా జరిగేలా చూసుకోవాలి' అంటారు. నిజమే.. ఏ ఇద్దరి మనుషుల మనస్తత్వం ఒక్కలా ఉండదు. ఒక్కటిగా చేసుకోవటం, ఒక్కటిగా ఆలోచించటం నేర్చుకోవాలి. 'భార్యాభర్తల మధ్య పొరపొచ్చాలకు కారణం ప్రేమ లేకపోవటం కాదు స్నేహం లేకపోవటమ'ని ఓ కథకుని మాట. కనుక మంచి స్నేహం వ్యక్తిని ఉన్నత్తున్ని చేస్తుంది.

### వ్యక్తే స్నేహాన్ని వెతుక్కోవాలి!

స్నేహం.. కేవలం రెండు అక్షరాల సముదాయం కాదు. కలిస్తే.. రెండు జీవితాల జీవన గమనం. స్నేహం అనేది రెండంచుల కత్తి. మంచి చెడుల భాగస్వామి. కర్ణ.. దుర్యోధన, శ్రీరామ.. సుగ్రీవ, కృష్ణ.. సుధామల స్నేహం, వారి జీవితాల్లో వెలుగు చీకట్లు అందరికి తెలిసినవవే. 'నీ స్నేహితులు ఎవరో చెప్పు... నీగురించి చెబుతాను' అనే నానుడి ఓ వ్యక్తిత్వ వికాస సూత్రం. స్నేహాన్ని వ్యక్తి వెతుక్కోవాలి. ఆ అన్వేషణ అతడి పరిణతికి ఉదాహరణగా నిలుస్తుంది. ఏ ఒక్కరి ముఖంపైన మంచి, చెడు రాసి ఉండదు. కాని.. మాట, నడతా, క్రియ వంటివి వ్యక్తిని పట్టిస్తాయి. వీటిని పరిశీలించటమే నైపుణ్యం. స్నేహం అనేది ఇద్దరి మధ్య, సమూహాల మధ్య అవసరమే. వేగవంతమైన వర్తమాన యుగంలో స్నేహం అనే మాటకు అవసరం అనేది పర్యాయ పదమైంది. నిస్వార్థం, సౌశీల్యం, క్షమ, రక్షణ, నిజాయితీ వంటివి మంచి స్నేహానికి గీటురాళ్లు. ఇవి ఎల్లవేళలా ప్రదర్శితం కావు. నటన స్నేహానికి శత్రువు. ఒకరి కష్టాలు ఒకరు సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలి.

### నిజమైన స్నేహానికి నిర్వచనం!

మంచి స్నేహం వెన్నెలలో ప్రయాణం వంటిదని కాళిదాసు మాట. అటువంటి స్నేహం ఎలా ఉండాలి అనేది ఎందరికో వచ్చే సందేహం. కానీ.. ప్రేమలో ఎటువంటి భావనలు ఉంటాయో స్నేహంలో కూడా అంతే. అసలు ప్రేమకు మొదటి మెట్టు స్నేహమే. మనిషి బాహ్యం గురించి తెలుసుకోవటం కాదు, అంతరం, అంతరంగం గురించి పరిపూర్ణమైన అవగాహన పరస్పరం అవసరం. ఒకరి ఆకలి వేరొకరికి కలగాలి. కష్టం వస్తే కాదు, రాకముందే గ్రహించి జాగ్రత్త చెప్పేది నిజమైన స్నేహం. ప్రతీరోజు పొగిడేవారు నిజమైన స్నేహితులు కారు. అవసరం అయితే విమర్శ చేయాలి. పొదుపు జీవితానికే కాదు, స్నేహానికీ అవసరమే. 'పంచభూతాలు పరస్పరం కలుసుకోవు, కాని వాటిమధ్య చక్కని అవగాహన ప్రకృతికి ప్రాణం పోస్తుంది. జీవులకు జీవం అవుతుంది' అని ఋగ్వేదం ఉక్తి. మనిషి నేర్చుకోవలసిన, ఆచరించవలసిన సూక్తి. పొరపాట్లు, అవమానం, దాపరికం, అసహనం, అవహేళన, గర్వం, అసూయ వంటివి సుదీర్ఘ స్నేహాన్ని చంపేస్తాయి. వాటికి దూరంగా, సర్దుపాటుతో జీవితకాలమంతా గొప్ప స్నేహితులుగా నిలబడితే... అదే నిజమైన స్నేహానికి నిర్వచనం.

# సామాజిక పిశాచి



'మనిషికి సంబంధించి మన వరకూ వచ్చే విశ్వసనీయ సమాచారాల్లో అతి తక్కువ వర్ణానికి సంబంధించినదే. ఇది కొంచెం కూడా మనిషి గురించి చెప్పదు' అంటారు నోబెల్ సాహిత్య పురస్కార గ్రహీత, నల్లజాతి ప్రజలపై శతాబ్దాల అణచివేత రూపాలను తన రచనల్లో చిత్రించిన రచయిత్రి టోనీ మారిసన్. గాంధీజీని నల్లజాతీయుడైన కారణం చేతనే రైల్లోనుంచి తోసేసిన ఘటన తెలిసిందే. వర్ణవివక్ష ఎంత అమానవీయమైనదో, మానవాభివృద్ధికి ఎంత ఆటంకమో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అనేక ఘటనలు రుజువు చేస్తున్నాయి. వర్ణ, కుల, లింగ వివక్ష లేని రంగం దాదాపుగా లేదనే చెప్పాలి. 17-18వ శతాబ్దంలో మొదలైన 'స్లేవ్ పెట్రోల్స్' కాలం నుంచి నల్లజాతీయులకు వ్యతిరేకంగా అమెరికా పోలీసులు అరాచకాలు కొనసాగుతున్నాయి. కాలం మారినా వెనుకటి సహజగుణాన్ని వదులుకోవడానికి అభిజాత్యం తోడైతే.. దాని రూపం అమానుషంగా వుంటుంది. అమెరికాలో వర్ణవివక్ష తీవ్రతపై అలెక్స్ హేలీ 'రూట్స్' (తెలుగులో 'ఏడు తరాలు') అనే నవల రాశారు. ఆఫ్రికా నుంచి తీసుకొచ్చిన నల్ల జాతీయులపై సాగించే దురాగతాలను, చిత్రహింసలను కళ్లకు కట్టినట్లు ఈ నవలలో రాస్తాడు. ఇప్పటికీ అమెరికాలో ఎక్కడోకచోట వర్ణవివక్ష ఘటనలు చేసుకుంటూనే వుంటాయి. 2020లో శ్వేతజాతి పోలీస్ అధికారి కిరాతక దాడిలో జార్జ్‌ఫ్లాయిడ్ అనే నల్లజాతీయుడు చనిపోయిన సంగతి తెలిసిందే. చిప్స్ ప్యాకెట్ దొంగిలించాడని ఎనిమిదేళ్ల నల్లజాతి బాలుడి పట్ల అమెరికా పోలీసుల అమానుషత్వమూ వివాదాస్పదమైంది. టెన్నిస్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన సెరెనా విలియమ్స్‌ను మగవాడని నిందించారు. రన్నింగ్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన కాస్టర్ సెమెన్యాను కూడా మగవాడని నిందించారు. పారిస్ ఒలింపిక్స్ బాక్సింగ్‌లో ఒక తెల్ల మహిళపై గెలిచిన ఇమేన్ ఖెలీఫ్‌నూ మగవాడని నిందిస్తున్నారు. 'విద్య, క్రీడలు తమ హక్కు అని, ఆఫ్ఘనిస్తాన్ అమ్మాయిల కోసం ఇక్కడకి వచ్చాను' అంటూ మహిళల పట్ల తాలిబన్ల అణచివేత చర్యలపై స్ప్రింటర్ కిమియా యూసోఫీ ఒలింపిక్స్ వేదికగా నిరసన తెలిపారు. 'బాల్యంలో, పెరిగి పెద్దవుతున్న దశలో నేనూ రేసిజాన్ని ఎదుర్కొన్నా' అంటూ భారతీయ మూలాలున్న బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ఓ సందర్భంలో చెబుతాడు. తాజాగా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీలో వున్న కమలా హారిస్‌ను 'భారతీయురాలా? నల్లజాతీయురాలా?' అంటూ హారిస్ ప్రత్యర్థి, అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ తన జాత్యాహంకారాన్ని ప్రదర్శిస్తూ కమలా హారిస్ ఫ్యామిలీ ఫొటోను సోషల్ మీడియాలో పోస్టు చేశాడు. 'జాతి వివక్ష అనేది ప్రపంచాన్ని పట్టి పీడిస్తోన్న సామాజిక పిశాచి' అంటాడు వెస్టిండీస్ క్రికెట్ మాజీ కెప్టెన్ డారెన్ స్యామీ. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లోనే కాదు.. భారత్‌లోనూ వర్ణవివక్ష, కుల, లింగ వివక్ష కాల సర్పంలా ఒకదానికొకటి పెనవేసుకొని వున్నాయి. లింగ సమానత్వంలో భారత్ 129వ స్థానంలో వుందని డబ్ల్యుఇఎఫ్ ఇటీవల వెల్లడించింది. దేశంలో జాతి వివక్ష కూడా తక్కువేమీ లేదు. యుపి లో ముస్లిం బాలుడిని చెప్పుతో కొట్టాలంటూ ఒక టీచర్ విద్యార్థులను ప్రోత్సహించిన ఘటన తెలిసిందే. 'మాలో జాతి వివక్ష వుంటే, దక్షిణ భారతీయులతో కలిసి ఎందుకు జీవిస్తాం' అంటూ ఆర్ఎస్ఎస్‌కి చెందిన తరుణ్ విజయ్ వ్యాఖ్యానిస్తే.. 'ఒక నేరపూరిత చర్యను జాత్యహంకారంగా తప్పుగా పేర్కొంటున్నారు' అని తరుణ్ వ్యాఖ్యలను బిజెపి ప్రభుత్వం మొరటుగా సమర్థించింది అంటారు కాలమిస్ట్ ఆకార్ పటేల్ ఒక వ్యాసంలో. 'వాళ్ళు మీ అమ్మని హింసించినప్పుడు ఒక మొక్కను నాటు/ మీ నాన్నను హింసించినప్పుడు కూడా ఒక మొక్కను నాటు/ మీ తమ్ముడు, చెల్లెళ్లను హింసించినప్పుడు కూడా మొక్కలనే నాటుతూ పో/ అంతే కాదు, మీ నాయకులను, ప్రేమికులను చంపినప్పుడు కూడా మొక్కల్ని నాటు/ కానీ, వాళ్ళు నువ్వు నాటిన మొక్కలనే హింసించి, అడవినే నరికేయాలని చూసినప్పుడు మాత్రం/ వాళ్ళే తిరిగి మరొక యుద్ధానికి పూనుకున్నట్లే/ మనల్ని వాళ్ళతో యుద్ధానికి సన్నద్ధం చేసినట్లే' అంటారు వివక్షపై గళమెత్తిన ఆఫ్రో-అమెరికన్ రచయిత్రి ఆలిస్ వాకర్. అంటే, చెట్టుని ఆశకు, ఆత్మవిశ్వాసానికి, నూతనత్వానికి ప్రతీక. ప్రతిభ, సంకల్పం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనే ఆత్మవిశ్వాన్నిస్తుంది.

# సామాజిక న్యాయభావనకు 'సుప్రీం' దండోరా



సామాజిక న్యాయభావనను ప్రోది చేయడానికి అవిశ్రాంత సంవాదం నడిపిన చరిత్ర తెలుగునేలకు ఉంది. బ్రిటిష్, నిజాం వ్యతిరేక పోరాటంలో ప్రగతిదాయక ఆలోచనా స్రవంతి పరిపక్వం చెందింది. నక్సల్బరీ రాజకీయాలు వర్గపోరాటమే కాకుండా, ఉపశ్రేణుల ఆకాంక్షల చుట్టూ ఆవరించిన ప్రశ్నలకు పదును పెట్టాయి. ఎనభైయో దశకంలో వ్యక్తమయిన అస్తిత్వ ఉద్యమాలు విస్మరణకు గురైన సామాజిక సమూహాలలో రాజకీయ ఎరుకను తీసుకొచ్చాయి. 1984లో ఏర్పడిన బీఎస్పీ తెలుగు నేల మీదకు వేగంగా చొచ్చుకొచ్చింది. ఈ పార్టీ ప్రవేశానికి కారంచేడు మాదిగల హననం నేపథ్యంగా పని చేసింది. 1994 మార్చిలో నిజాం కాలేజీ మైదానంలో దక్షిణ భారతదేశ ఆదిజాంబవ అరుంధతీయ సమాఖ్య ఆధ్వర్యంలో మాదిగల సభ జరిగింది. ఈ సభకు ఐఏఎస్ అధికారి వెంకటస్వామి అధ్యక్షత వహించాడు. ఆ సంస్థకు ప్రధాన కార్యదర్శిగా డా.మందా జగన్నాథం వ్యవహరించారు. సదాలక్ష్మమ్మ, టీవీ నారాయణ లాంటి పెద్దలు సభ కోసం కృషి చేసారు. ఈ సభలో సాధారణ ప్రేక్షకుడిగా మందకృష్ణ పాల్గొన్నాడు. ఎస్సీ రిజర్వేషన్ పంపకంలో ఉన్న అసమానతలను తెలియ చేస్తూ ఆ సభలో పంచిన కరపత్రం చదివి ప్రేరణ పొందిన మందకృష్ణ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం కార్యాచరణ రూపొందించుకోవాలని నిర్ణయించుకున్నాడు. అప్పటికే ఆయన పీపుల్స్ వార్ పార్టీ నుంచి బయటకు వచ్చి ఆంధ్రప్రాంతంలో దళితుల మీద జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పని చేస్తున్నాడు. ముఖ్యంగా 1992 చీమకుర్తి గ్రానైట్ గనుల్లో ఏసమ్మ, రాములమ్మ అనే మాల యువతులను అగ్రకులం యువకులు అత్యాచారం చేసి చంపితే దానికి వ్యతిరేకంగా సమతా వాలంటీర్ ఫోర్స్ తరపున పని చేయడానికి మందకృష్ణ అక్కడికి వెళ్లాడు. ఈ నేపథ్యంలో ఈదుమూడి మాదిగ యువకులతో పరిచయం పెరిగి, వారి మధ్య జరిగిన అనేక చర్చల అనంతరం 7 జూలై 1994న ఎమ్మార్పీఎస్ అనే సంఘం ఏర్పడింది. 1995లో ఒంగోలు పట్టణంలో పదివేల మందితో వర్గీకరణ కోసం మొదటి బహిరంగసభ జరిగింది. ఈ సభకు సదాలక్ష్మమ్మ, ఐఏఎస్ అధికారి వెంకటస్వామి హాజరయ్యారు. తలవంచుకొని చెప్పులు కుట్టి, శరీరాన్ని కళగా మార్చి డప్పులు కొట్టిన మాదిగలు మొదటిసారి సామూహికంగా నిర్మాణమయ్యారు. 1996లో నిజాం కాలేజీ మైదానాన్ని మాదిగలు తమ అంటరాని మట్టి పాదాలతో పావనం చేసారు. లక్షమందికి పైగా సభకు హాజరై తమ ఆకాంక్షను వ్యక్తం చేసారు. అదే సంవత్సరం ఆగస్టులో బషీర్‌బాగ్‌లోని జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద వేలాది మంది మాదిగలు నిరసన దీక్షకు దిగారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ పంపకంలో ఉన్న అసమానతలను అధ్యయనం చేయడానికి రామచంద్ర రాజు కమిషన్ నియమించింది. మూడు నెలల్లోనే ఆ కమిటీ తన నివేదికను ఇస్తూ మాదిగలకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా బయట పెట్టింది. ఈ నివేదికను అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని కృష్ణ మాదిగ నారావారి పల్లె నుంచి పాదయాత్ర చేసి లక్షలాదిమందితో హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేసారు. ఫలితంగా ఎస్సీ రిజర్వేషన్‌ను ఏబీసీడీలుగా వర్గీకరణ చేస్తూ చంద్రబాబు ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఆ జీవోలో ఉన్న సాంకేతిక విషయాల ఆధారంగా హైకోర్టు అభ్యంతరాన్ని చెప్పింది. గవర్నర్ ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రపతి ఆమోదంతో 1999 చివర్లో మరో జీవో వచ్చింది. ఈ జీవోను



సవాల్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. వి.చిన్నయ్య పేరు మీద కేసును ఫైల్ చేసారు. 2004 నవంబర్‌లో ఆర్టికల్ 341ను సాకుగా చూపుతూ ఆనాటి న్యాయమూర్తులు నాలుగేళ్లు అమలయిన చట్టాన్ని కొట్టి వేసారు. మాదిగలు తిరిగి రోడ్డు మీద దండోరా వేయక తప్పలేదు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కోర్టు లోపల, బయట జరిగిన పోరాటాల ఫలితంగా, పంజాబ్ ప్రభుత్వం చూపిన శ్రద్ధ వల్ల సుప్రీంకోర్టు తన పనిని వేగవంతం చేసింది. 2020 ఆగస్టులో జస్టిస్ అరుణ్‌మిశ్రాతో కూడిన అయిదుగురు సభ్యుల ధర్మాసనం 2004 నాటి తీర్పును పూర్వపక్షం చేస్తూ రాజ్యాంగ ధర్మాసనానికి కేసును నివేదించాలని సూచించింది. ఈ నేపథ్యంలో ఏర్పడిన ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఆర్టికల్ 341ను లోతుగా పరిశీలించి షెడ్యూల్డ్ జాబితాలో కొత్త కులాలను చేర్చడం, మినహాయించడం గురించి మాత్రమే ఈ ఆర్టికల్ చెబుతుంది, కనుక ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరించకూడదనే విషయాన్ని ప్రస్తావించలేదని ధర్మాసనం చెప్పింది. 2004లో వెలువరించిన తీర్పులోని న్యాయబద్ధతను ప్రశ్నించింది. రాజ్యాంగ ఫలాలను అందుకోవడంలో ఎస్సీ కులాల్లో ఆర్థిక, సామాజిక అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయనే విలువైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాల సామాజిక వర్గానికి వ్యతిరేకమని, మాదిగ సామాజిక వర్గానికి అనుకూలమని భావించకుండా సామాజిక న్యాయభావనగా చూడవలసిన సందర్భమిది. మూడు దశాబ్దాలుగా ఈ రెండు సమూహాల మధ్యన ఎడం పెరిగి మానసికంగా దూరం పాటిస్తున్నారు. ఫలితంగా ఈ వర్గాలకు అందవలసిన రాజ్యాంగ ఫలాలకు అనేక పరిమితులను పాలకవర్గాలు కల్పిస్తున్నాయి. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు అప్పగిస్తూ రిజర్వేషన్లకు అవకాశం లేకుండా చేస్తున్నారు. భూమి, సంపదకు దళితులు రోజురోజుకు దూరమవుతున్నారు. రాజ్యాధికారంలో సామాజిక న్యాయం అమలు కావడంలేదు. ఉద్యోగాలలో ప్రమోషన్లలో అన్యాయం చేస్తూనే ఉన్నారు. రోస్టర్ పాయింట్‌ను సక్రమంగా అమలు చేయకుండా దళిత ఉద్యోగులకు పాలకులు తీరని నష్టం చేస్తున్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు కోసం పోరాడవలసిన లక్ష్యం మిగిలే ఉంది. కనుక రిజర్వేషన్ వర్గీకరణ సమస్యకు ఇక్కడితో ముగింపు పలికి భవిష్యత్ కర్తవ్యాల మీద మాలమాదిగలు కలిసి కార్యాచరణకు దిగటానికి కావలసిన ప్రాతిపదికను రూపొందించుకునే ప్రయత్నాలు ఇరువైపుల నుంచి చొరవను చూపెట్టాలి. కారంచేడు, చుండూరు ఉద్యమాల సందర్భంలో వ్యక్తమైన ఐక్యతను ఈనాటి తరం కోరుతుంది. మాదిగ మేధావులు, బుద్ధిజీవులు, మధ్యతరగతి ప్రజలు ఉదాసీనతను వీడి తమ సమాజాన్ని చైతన్యం చేయవలసిన బాధ్యతను చేపట్టాలి. ముప్పై ఏళ్లుగా ప్రబలిన అన్యవర్గ ధోరణులను సరిచేసుకోకపోతే ఈ సమూహం నష్టపోతుంది. ప్రధాన స్రవంతిలో అనేక మార్పులు వచ్చాయి. నైపుణ్యాలు పెరిగాయి. కనుక సామాజిక, రాజకీయ నిర్మాణాలలో మూసధోరణిని వర్తమానం అంగీకరించదు. మారుతున్న సమాజానికి కావలసిన నైపుణ్యాలను సంతరించుకునే ఆలోచనా స్రవంతిని మాదిగ సమూహంలో పాదుకొల్పవలసిన బాధ్యతను విద్యావంతులు చేపట్టాలి. రెండు సమూహాల మధ్య వైరుధ్యాలను సాధ్యమయినంత వరకు తగ్గించే ప్రయత్నాలు మొదలుపెట్టాలి. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పు అమలుకు సంబంధించి కార్యాచరణను వేగవంతం చేయడానికి పౌర సమాజం, ఉద్యమ శక్తులు చొరవ చూపవలసిన అవసరం ఉంది. ఈ విజయాన్ని సమస్త మాదిగల సొంతంగా భావించాలి. మూడు దశాబ్దాల పోరాటం కన్నీళ్లను, అవమానాలను, అమరత్వాన్ని కోరింది. కానీ అంతిమ విజయం సత్యవాక్యానిదేనని చరిత్ర రుజువు చేసింది.

## ఏపీలో రేషన్ కార్డుదారులకు గుడ్ న్యూస్



ఏపీ లో రేషన్ కార్డుదారులకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గుడ్ న్యూస్ చెప్పారు. వచ్చే నెల నుండి రేషన్ కార్డు దారులకు తక్కువ ధరకే కందిపప్పు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. రేషన్ పంపిణీలో వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు.పేదలకు అందాల్సిన రేషన్ బియ్యంను వైసీపీ పెద్దలు దారి మళ్లించి కోట్లాది రూపాయల అక్రమాలు చేశారని విమర్శించారు. పేదలకు అందాల్సిన రేషన్ లో అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వచ్చే నెల నుండి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను రేషన్ కార్డులకు పంపిణీ చేస్తామని చెప్పారు.గత ప్రభుత్వ చర్యల వల్ల పౌర సరఫరాల శాఖకు భారీగా నష్టం జరిగిందని ఆయన విమర్శించారు. డోర్ డెలివరీ పేరుతో ఎండీయూ వాహనాలు ఏర్పాటు చేసినా ఎక్కడా డోర్ డెలివరీ జరగడం లేదని మంత్రి నాదెండ్ల అన్నారు.

## చేయని నేరానికి 11 ఏళ్లు జైలు శిక్ష..
# ఎట్టకేలకు నిర్దోషిగా విడుదల



చేయని నేరానికి జైలుకు వెళ్ళి ఏకంగా 11 ఏళ్లు శిక్ష అనుభవించిన వ్యక్తిని కోర్టు నిర్దోషి అని తేల్చడంతో ఎట్టకేలకు విడుదలయ్యాడు. 2013లో తల్లిని చెట్టుకు ఉరి వేసి చంపాడన్న ఆరోపణపై మెదక్ జిల్లా దుబ్బాక మండలం పెదగుండవల్లికి చెందిన పెద్దగుండె పోచయ్యను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు నేరాన్ని అంగీకరించాడని దర్యాప్తు ముగించి జిల్లా కోర్టులో హాజరు పరచగా 2015లో యావజ్జీవ శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ పోచయ్య హైకోర్టుకు వెళ్ళగా.. ఇటీవల విచారణలో 'కింది కోర్టు వైద్యుడు, దర్యాప్తు అధికారులు సాక్ష్యాలను ఆధారం చేసుకొని శిక్ష విధించిందని కాని ఈ కేసులో వైద్యుడు ఆ వృద్ధురాలిది హత్యనో ఆత్మహత్యనో స్పష్టంగా చెప్పలేదని.. అలాగే దర్యాప్తు అధికారి తప్ప ప్రత్యక్ష సాక్షులు కూడ ఎవరూ లేకపోవడంతో నేర నిరూపణకు సరైన ఆధారాలు లేవంటూ' హైకోర్టు కింది కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేస్తూ పోచయ్యను వెంటనే విడుదల చేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.

## శ్రీశైలం ప్రాజెక్టు చూసేందుకు భారీగా సందర్శకులు



ప్రకృతి అందాలు వర్ణించాలంటే అంత సులువేం కాదు. వాటిని చూసి అనుభవం పొందాల్సిందే అంటారు ప్రకృతి ప్రేమికులు. మనసును కట్టి పడేసి, మనో ఉల్లాసం కలిగించే ప్రకృతి దృశ్యాలు చూస్తే అన్ని మరిచి పోతాం. ఇదే ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ట్రాఫిక్ సమస్య తెచ్చి పెడుతోంది. కృష్ణమ్మ పరవళ్లు చూసేందుకు వచ్చే సందర్శకులు తమ వాహనాలు ఎక్కడ పడితే అక్కడే నిలుపుతూ మల్లన్న భక్తులకు నరకం చూపుతున్నారు. ఆ దృశ్యం అత్యంత అద్భుతం. ఆ అనుభవం ఓ పూర్వం. ప్రకృతి సోయగాలు ఓ వైపు, నురగులతో పరుగులు పెడుతున్న కృష్ణమ్మ మరో వైపు... ఈ అనిర్వచనీయమైన ఘట్టం కళ్లారా చూసేందుకు సందర్శకులు భారీ సంఖ్యలో వస్తున్నారు. ఎటు చూసినా జనాలే... కేరింతలే... ఇంత వరకు బాగానే వుంది. కృష్ణమ్మ పరవళ్లు చూసే తొందరలో వాహనాలు ఎక్కడ పడితే అక్కడే ఆపేస్తున్నారు సందర్శకులు. ఇదే ఇప్పుడు పెద్ద సమస్యగా మారిపోయింది. ట్రాఫిక్ రద్దీ నియంత్రణ పోలీసులకు సవాల్‌గా మారింది. కిలోమీటర్ల మేర నిలిచి పోయిన వాహనాలను తరలించటానికి పోలీసులు నానా తంటాలు పడవలిసి వస్తోంది. నంద్యాల జిల్లా శ్రీశైలం డ్యాం వద్ద ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితి ఇది. అసలే వారాంతపు సెలవులు. ఇంకేముంది... చిన్నారులతో కలిసి పెద్దలు శ్రీశైలంకి పరుగులు తీశారు. శనివారం, ఆదివారం రద్దీతో జాతరగా మారింది. ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు పడటం, వరద పెరగటంతో శ్రీశైలం జలాశయం నిండు కుండలా మారింది. శ్రీశైలం జలాశయం నీటి మట్టాలు గరిష్ఠ స్థాయికి చేరటంతో డ్యాంకి చెందిన 10 గేట్లు, 20 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు అధికారులు. గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ ఒక్కసారిగా నూరుగులు కక్కుతూ దిగువకు దూకుతోంది. ఈ అపురూపమైన దృశ్యం చూపరులను కట్టి పడేస్తోంది. కృష్ణమ్మ పరవళ్లు చూసేందుకు వాహనాల్లో వస్తున్న సందర్శకులు వాటిని రోడ్డుకు ఇరువైపులా నిలిపివేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బంది మొదలయ్యాయి. శ్రీశైలం, సున్నిపెంట మార్గంలో ప్రయాణం కష్టంగా మారింది. సందర్శకుల వాహనాలతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచి పోతోంది. శ్రీశైలం తరలి వస్తున్న భక్తులు స్వామి, అమ్మవారి దర్శనం చేసుకోవటం, ప్రాజెక్టు నుంచి కిందకు దూకుతున్న నీటి అందాలు చూడటం పరిపాటి. పార్వదినాలు, పండుగలు, వారాంతపు సెలవుల సమయంలో రద్దీ అధికంగా ఉంటుంది. ఇప్పుడు అది రెట్టింపు అయింది. దీంతో ట్రాఫిక్ నియంత్రణ సున్నిపెంట పోలీసులకు అగ్నిపరీక్ష అవుతోంది. వాహనాలు రోడ్డుపై నిలుపవద్దని పదే పదే పోలీసులు మైకులతో హెచ్చరించినా... ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇది అక్కడ ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది. శ్రీశైలం మొత్తం ఘాట్ రోడ్డు. ఈ రోడ్డుపై వాహనాలు నడపటం కొంత కష్టం. అనుభవం ఉన్న డ్రైవర్లు అయితే కొంత ఇబ్బంది లేకుండా వాహనాలు ముందుకు సాగుతాయి. లేకుంటే సమస్య తప్పదు... శ్రీశైలం డ్యాం అందాలు చూసేందుకు వచ్చే వాహనాలు ఘాట్ రోడ్డు ఎక్కేసరికి కొన్ని రిపేర్‌కి వస్తున్నాయి. దీంతో రోడ్డు మధ్యలో అవి నిలిచిపోతున్నాయి. వాటిని తరలించటానికి మరో వాహనం రావాల్సిందే. ఇది ట్రాఫిక్ సమస్యలను మరింతగా పెంచుతోంది. ఫలితంగా శ్రీశైలం వచ్చే భక్తులు ఘాట్ రోడ్డుపై గంటల తరబడి నిరీక్షణ చేయవలసి వస్తుంది. కృష్ణమ్మ పరవళ్లు చూసేందుకు వచ్చే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. కానీ వాటిని పట్టించుకునే వాహనదారులు లేకుండా పోతున్నారు. దీంతో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు అవస్థలు పడుతున్నారు.

## ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించిన పినరయి విజయన్



కొజికోడ్ : కేరళ ట్రక్ డ్రైవర్ అర్జున్ కోసం గాలింపు చర్యలు చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కేరళ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం ఉదయం కోజికోడ్‌లోని కన్నడిక్కల్‌లో అర్జున్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ సందర్శించారు. అర్జున్ తల్లిదండ్రులు, భార్య, కుమారుడు సహా ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల కర్ణాటకలోని షిరూర్‌లో కొండచరియలు విరిగిపడటంతో కేరళ ట్రక్ డ్రైవర్ అర్జున్ గల్లంతైన సంగతి తెలిసిందే. వీలైనంత త్వరగా గాలింపు చర్యలు చేపట్టాలని అర్జున్ కుటుంబం ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పించింది. వయనాడ్‌లో చాలా కుటుంబాలు ఆపదలో ఉన్నాయని, అర్జున్ కుటుంబ సమస్యను కూడా పరిగణనలోకి తీసుకుంటామని కుటుంబసభ్యులకు విజయన్ తెలిపారు. అనంతరం అర్జున్ సోదరి మీడియాతో మాట్లాడుతూ.. తమకు పూర్తి సహకారం అందిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అన్నారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ఆదివారం నుండి షిరూర్‌లో తిరిగి పారంభం కావాల్సిన గాలింపు చర్యలు నిలిచిపోయాయి. ఈ ప్రాంతంలో వర్షం తీవ్రంగా ఉంది. సెర్చ్ ఆపరేషన్ చేపట్టాల్సిన గంగావళి నదిలో గంటకు ఆరునాటికల్ మైళ్ల వేగంతో నీటి ప్రవాహం ఉంది. ఆదివారం తెల్లవారుజామునే సంఘటనా స్థలికి చేరుకున్న సహాయక బృందం జిల్లా యంత్రాంగం నుండి గ్రీన్ సిగల్ రాకపోవడంతో వెనుతిరిగింది. షిరూర్ ప్రాంతంపై ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# న్యాయదీపం ధర్మ తీర్పు!




తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద సామాజిక వర్గంగా ఉన్న మాదిగలు అన్ని రంగాల్లో నేటికీ ఇంతటి ఆధునిక యుగంలో అట్టడుగులోనే ఉన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి అట్టడుగున ఉన్న మాదిగలతో పాటు ఉపకులాలకు న్యాయం జరగాలని ఎస్సీ వర్గీకరణ ఉద్యమం మొదలై మూడు దశాబ్దాలు అయింది. ఎట్టకేలకు సుప్రీంకోర్టు చరిత్ర మరువని వర్గీకరణ తీర్పును వెలువరించింది. ఉపకులాల అభివృద్ధికి ఎస్సీ వర్గీకరణ అవసరమనే తీర్పును వెలువరిస్తూ ఏడుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం తీర్పునిచ్చింది. మూడు దశాబ్దాలుగా సాగిన వర్గీకరణ పోరాటంలో ఎంతో మంది అసువులు బాశారు. ఎన్నికల ముందు ప్రతీ రాజకీయ పార్టీ మా దిగల డిమాండ్ ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూనే తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తూ వచ్చాయి. ఎస్సీలో ఉన్న అసమానతలపై అనేక కమిషన్లను గత ప్రభుత్వాలు నియమించాయి. 1998లో రామచంద్రరాజు కమిషన్ సైతం ఎస్సీ వర్గీకరణ అవసరమని చెప్పింది. దీంతో ఉమ్మడి రాష్ట్రంలో 2000ల సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేసింది. ఫలితంగా విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మాదిగ, ఇతర ఉపకులాల ప్రాతినిధ్యం పెరిగింది. కాగా కేవలం నాలుగు సంవత్సరాల తరువాత సుప్రీంకో ర్టుకు వెళ్లడంతో 2004లో సుప్రీంకోర్టు రాష్ట్రాలకు వర్గీకరించే అధికారాన్ని తొల గించింది. ఫలితంగా మళ్లీ వర్గీకరణ ఉద్యమం అలుపులేకుండా సాగింది.

### అలుపెరుగని పోరాటం..

జస్టిస్ రామచంద్రరాజు కమిషన్, 1997 ఎస్సీ లను నాలుగు గ్రూపులుగా విభజించి, ఒక్కొక్కరికి విడివిడిగా రిజర్వేషన్లు కేటాయించాలని సిఫార్సు చేసింది. ప్రభుత్వ నియామకాలు, విద్యా సంస్థల్లో ప్రవేశాలలో ఎలాంటి రిజర్వేషన్ ప్రయోజనాలను పొందకుండా షెడ్యూల్డ్ కులాల క్రీమీ లేయర్‌ను మినహాయించాలని కూడా సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, బిహార్‌లలో అత్యంత బలహీన దళితులకు ప్రత్యేక కోటాలను ప్రవేశపెట్టారు. 2007లో బిహార్‌లో వెనుకబడిన ఎస్సీలలోని కులాలను గుర్తించేందుకు మహాదళిత్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. తమిళ నాడులో, ఎస్సీ కోటాలో 3% కోటా అరుంధతీరాయ్ కులానికి కేటాయించారు. కాగా 2007లో నియమించిన జస్టిస్ ఉషామెహ్రా కమిషన్ సైతం వర్గీకరణకు అనుకూలమైన రిపోర్టు ఇచ్చినప్పటికీ ప్రభుత్వాలు చొరవ చూపలేదు. దీంతో ఇన్ని దశాబ్దాలుగా అలుపెరగని పోరాటం సాగింది.

### ఉమ్మడి రిజర్వేషన్‌తో నష్టం!

తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద సామాజిక వర్గంగా తెలంగాణలో 2014 నాటికే మాదిగల జనాభా 12 శాతానికి చేరినట్లు సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ద్వారా అర్థం అవుతుంది. దళితులకు ఉమ్మడి రిజర్వేషన్ల వల్ల మాదిగలు, ఉపకులాలు నష్టపోతున్నారు. కాగా తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బీజేపీ సర్కా రు స్పష్టమైన హామీని ఎన్నికల సమయంలో ఇచ్చింది. అయినప్పటికీ పదేళ్లు పట్టించుకోలేదు. మరో పక్క పార్లమెంటు సమావేశాల్లోనూ నాటి టీఆర్ఎస్ ఎంపీలు అనేకసార్లు వర్గీకరణపై ప్రశ్నించారు. గత ఫిబ్రవరి నెలలో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణపై వాదనలు విని తీర్పును రిజర్వ్ చేశారు. ఎట్టకేలకు ఏడుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం వర్గీకరణకు సానుకూల తీర్పునిచ్చింది. ఎస్సీ కులాల్లోనూ ఇంకా వెనుకబాటులో ఉన్న వారిని దృష్టిలో ఉంచుకొని వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పు చరిత్రలో ఎప్పటికీ ధర్మబద్ధమైనదిగా నిలవనున్నది. రాష్ట్రాలకే పూర్తి అధికారాలు ఇస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. మూడు దశాబ్దాల ఆకాంక్ష సాకారానికి ఈ తీర్పు సాక్షీభూతంగా నిలవనుంది.

### వర్గీకరణ ఎవరికీ వ్యతిరేకం కాదు

ఎస్సీ వర్గీకరణకు తామంటే తాము అనుకూలమంటూ ఓట్లు వేయించుకున్న పార్టీలు.. మాదిగల ఆవేదనను సరిగా అర్థం చేసుకోలేకపోయాయి. ఫలితంగా జనాభా పరంగా అధిక సంఖ్యలో ఉండి ఉద్యోగ, విద్య, ఉపాధి రంగాల్లో మాదిగ, ఉపకులాలు ఆమడ దూరంలో ఉండి అంధకారంలోనే ఉండిపోయాయి. ఒక జాతి సమస్యను పరిష్కరించడానికి.. మూడు దశాబ్దాల సమయం పట్టిందంటే ఆ వర్గం మరెంత వెనుకబాటుకు గురైందో అర్థం చేసుకోవచ్చు. ఏదైమైనా, ఎవరి వాటా వారికి దక్కాలనే సామాజిక పోరాటంలో ఉన్న న్యాయం గెలవడంతో మాదిగ, ఉపకులాలకు సామాజిక సమానత్వానికి ఇప్పటికైనా మార్గం ఏర్ప డింది. వర్గీకరణ ఏ ఇతర వర్గాలకు వ్యతిరేకం కాదు. కేవలం సామాజిక వెనుకబాటు నుంచి సమానత్వం వైపు తేవడానికే ఈ తీర్పు అనేది గమనించాలి.

### మాదిగల పల్లెల్లో వెలుగులు..

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 లక్షల వరకు మాదిగలు అతిపెద్ద సామాజిక వర్గంగా ఉన్నా విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో వెనుకబాటులోనే ఉన్నారు. ప్రస్తుతం పార్ల మెంట్ ద్వారా చట్టం ఉండాలనే నిబంధనను కొట్టివేసి.. ఎస్సీ వర్గీకరణ అమలు బాధ్యత రాష్ట్రాలకే అధికారం ఇస్తూ తీర్పు ఇవ్వడం శుభ పరిణామం. తరతరాలు వెనుకబాటుకు గురవుతున్న మాదిగలకు ఈ తీర్పు గొప్ప సంబురమనే చెప్పవచ్చు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మాదిగలు, ఉపకులాల వారికి మెరుగైన అవకాశాలు దక్కే అవకాశం ఉంది. తెలంగాణలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందే వర్గీకరణ అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం దళితుల జీవితాల్లో ఓ శు భపరిణామంగా చెప్పవచ్చు. ధర్మాస నం ఇచ్చిన తీర్పు ప్రతీ మాదిగ పల్లెల్లో వెలుగులు తీసుకువచ్చింది. మాది గల ఆవేదనకు శాశ్వత పరిష్కారం చూపిన రాజకీయ పక్షాలకు, సామాజికవాదులకు ప్రత్యేక కృతజ్ఞతలు.

# దేశంలోనే పెద్ద ఓడరేవు..



ప్రధానమంత్రి 'గతి శక్తి' కార్యక్రమంలో భాగంగా మహారాష్ట్ర పాల్ఘర్ జిల్లాలోని దహను తాలూకాలో ఉన్న వాధవన్ వద్ద కొత్త మేజర్ ఓడరేవు నిర్మాణానికి 2024 జూన్ 19న భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాధవన్ పోర్ట్ నుండి దేశంలోని వివిధ ప్రాంతాలను కలిపే జాతీయ రహదారులు, ప్రస్తుత రైలు నెట్‌వర్క్‌కు, రాబోయే డెడికేటెడ్ రైల్ ఫ్రైట్ కారిడార్‌కు రైలు అనుసంధానానికి సంబంధించిన ప్రతిపాదనను కూడా కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఈ ఓడరేవు ప్రపంచంలోని అతిపెద్ద సముద్ర సముదాయాల్లో ఒకటిగా మారుతుంది. ఈ ఓడ రేవు పూర్తి సామర్థ్యంతో పనిచేయడం ప్రారంభమైతే దేశ సరుకు, రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగడమే కాకుండా, పెరిగిన వాణిజ్య కార్యకలాపాలు, ఉద్యోగ కల్పన ద్వారా దేశ ఆర్థిక వృద్ధి ఊపందుకుంటుంది.

### ప్రాజెక్టు వివరాలు..

భారత ప్రభుత్వం ఆమోదం లభించడంతో జవహర్ లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ (జేఎన్‌పీఏ), మహారాష్ట్ర మారిటైమ్ బోర్డు (ఎంఎంబీ) సంయుక్త భాగస్వామ్యంలో సంవత్సరానికి 298 మిలియన్ టన్నుల సరుకు రవాణా సామర్థ్యంతో రూ.76,220 కోట్ల వ్యయంతో వాధవన్ ఓడరేవు రెండు దశల్లో పూర్తి కానుంది. ఈ నిర్మాణాన్ని స్థానికులు, రైతులు, మత్స్యకారులు, ప్రతిపక్ష పార్టీలు వ్యతిరేకిస్తున్న తరుణంలో, ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ నిబంధనలకు అనుగుణంగా స్థానిక ప్రజల జీవనోపాధికి లేదా ఇతర అంశాలకు విఘాతం కలగకుండా ప్రాజెక్టు కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు. జల రవాణా మంత్రిత్వ శాఖ ఒక పక్క ఇప్పటికే దేశంలో ఉన్న ఓడరేవులను ఆధునీకరిస్తూనే మరో పక్క కొత్త ఓడరేవులు నెలకొల్పేందుకు అవిశ్రాంతంగా పాటుపడుతోంది. దహను జిల్లాలో జీవ వైవిధ్యం, పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందన్న ఆందోళనలు పెల్లుబుకుతున్న సమయంలో ఓడరేవు నిర్మాణాన్ని ముందు ప్రతిపాదించినట్లుగా సముద్రపు ఒడ్డున కాకుండా, 4 నుండి 6 కిలోమీటర్లు సముద్రం లోపలికి జరుపనున్నారు. దీని వలన ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణ కూడా గణనీయంగా తగ్గుతుంది.

### ఓడరేవు నిర్మాణంతో..

ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా నష్టపోయే ప్రతి కుటుంబానికి పునరావాస ప్రయోజనాలను అందించే ఏర్పాట్లను జేఎన్‌పీఏ చేపడుతోంది. కొత్త ఓడరేవు ద్వారా వెయ్యి మందికి ప్రత్యక్షంగాను, ఆరు వేల మందికి పరోక్షంగాను ఉపాధి లభించే అవకాశముందని, పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అంచనా. దేశంలోని పెద్ద ఓడరేవులలో సరుకు రవాణా 2023-24 ఆర్థిక సంవత్సరంలో 4.55 శాతం వృద్ధి రేటుతో 819 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరింది. మన దేశంలో ప్రస్తుతం 12 పెద్ద ఓడరేవులు, 205 మధ్య , చిన్న ఓడరేవులు ఉన్నాయి. కాగా, వాధవన్ ఓడరేవు నిర్మాణంతో పెద్ద ఓడరేవుల సంఖ్య 13కు చేరనుంది. దేశంలోని మొత్తం పోర్టుల సామర్థ్యాన్ని 2047 సంవత్సరానికి 10,000 మిలియన్ టన్నులకు పెంచాలన్న భారీ లక్ష్యాన్ని జల రవాణా మంత్రిత్వ శాఖ నిర్దేశించుకున్నట్లు తెలిపిన నేపథ్యంలో వాధవన్ మేజర్ పోర్టు నిర్మాణం ఒక ఆశావహ ముందడుగు అని భావించవచ్చు.

# మధ్యాహ్న భోజనం ఇలాగేనా..
# సీఎం రేవంత్‌పై హరీష్‌రావు ధ్వజం

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం సరిగా లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యతమైన భోజనాన్ని విద్యార్థులకు అందించడంలో ఘోరంగా విఫలమైందని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని కారం మెతుకులతో పెట్టడం అమానుషమని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇంత బాధ్యతారాహిత్యామా..

"నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సరైన భోజనం లేక ఆకలితో ఉన్న విద్యార్థులు కారం, నూనెతో అన్నం కలుపుకుని కడుపు నింపుకొన్నారు. ప్రభుత్వం భావిభారత పౌరుల పట్ల ఇంత బాధ్యతారహితంగా వ్యవహరించడం బాధాకరం. విద్యార్థులకు పౌష్టికాహారం కోసం అందించే సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అటకెక్కించిన ప్రభుత్వం, ఇప్పుడు మధ్యాహ్న భోజనం అందించడంలో తీవ్రంగా విఫలమైంది. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి భోజన సామాగ్రి బిల్లులు, కుక్ కమ్ హెల్పర్ల వేతనాలు పెండింగ్‌లో ఉండడం వల్ల విద్యార్థులకు సరైన భోజనం అందడం లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెంటనే స్పందించి, మధ్యాహ్న భోజన పథకం పెండింగ్ బిల్లులను, కార్మికుల జీతాలను చెల్లించి, ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కడుపు నింపాలి" అని హరీష్‌రావు కోరారు.



### జాబ్ క్యాలెండర్ చూసి నవ్వుతున్నారు: రాకేశ్‌రెడ్డి

మరోవైపు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాలు లేవని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో రాకేశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఉద్యోగాల క్యాలెండర్ కాదు...ఉత్తుత్తి క్యాలెండర్ అని ఎద్దేవా చేశారు. నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ చూసి స్కూల్ పిల్లలు నవ్వుకుంటున్నారని దెప్పిపొడిచారు.

### ప్రజాపాలన అంటే ఇదేనా..

ప్రజలను అవసరానికి వాడుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి మించిన పార్టీ లేదని విమర్శించారు. ప్రజలను ముంచడంలోను కాంగ్రెస్ పార్టీ ముందు ఉంటుందని చెప్పారు. యువతను ఎన్నికల సమయంలో ఊరు, వాడ తిప్పి ఓట్లు వేయించు కున్నారని అన్నారు. ఇప్పుడు యువతను కేసులు పెట్టి పోలీసు స్టేషన్ల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. జీవో46 భాదితులు ప్రజా భవన్‌కు వెళ్తే అర్ధరాత్రి వారిని కొట్టి అరెస్టు చేశారని.. ప్రజా పాలన అంటే ఇదేనా అని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు.

### యువతను మోసం చేశారు: కేటీఆర్

మరోవైపు.. పోరాటాలు తమకు కొత్తేం కాదని.. కాంగ్రెస్ నేతలు బూతులు తిట్టినా, అవమానించినా ప్రజా సమస్యలపై సర్కారును నిలదీస్తూనే ఉంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. 'పోరాటం మాకు కొత్త కాదు. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని నమ్మించి రాహుల్ గాంధీ తెలంగాణ యువతను మోసం చేస్తున్న విధానంపై అవసరమైతే ఢిల్లీకి వచ్చి మిమ్మల్ని ఎండగడతాం. వదిలిపెట్టం.. మీరు బూతులు తిట్టినా, అవమానించినా ప్రశ్నిస్తూనే ఉంటాం. నిలదీస్తూనే ఉంటాం' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

### జాబ్‌లెస్ క్యాలెండర్..

తన అరెస్టుకు సంబంధించిన ఫొటోను షేర్ చేశారు. 'ప్రభుత్వం ఏర్పడి 8 నెలలైనా ఇప్పటివరకు ఇచ్చిన ఉద్యోగాలు సున్నా. జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. మరోసారి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌కు వచ్చి యువతను కలిసి మీ హామీని ఎలా నిలబెట్టుకుంటారో చెప్పండి' అంటూ మరో పోస్టులో రాహుల్ గాంధీని నిలదీశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ అశోక్‌నగర్‌కు వచ్చి యువతతో మాట్లాడిన వీడియోను షేర్ చేశారు.